

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



విలేకరులుకావలెను

ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించి ఉన్న "వార్తా ప్రభ" తెలుగు దిన పత్రిక కు జర్నలిజంపై ఆసక్తి, ప్రజా సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై అవగాహన ఉన్న వారు అసెంబ్లీ వారీగా విలేకరులుగా పని చేయుటకు కావలెను. జర్నలిజం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ఆసక్తిగలవారు బయోడేటా తో ఈ కింది నెంబర్ లో సంప్రదించగలరు.

సెల్ : 9347993188



సంపుటి : 23 | సంచిక : 71 | ది.21-5-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## రైసీ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది : ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ,మే 20 (వార్తాప్రభ) :** హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణవార్త విని ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ... ఎక్స్ వేదికగా స్పందించారు. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. భారత్-ఇరాన్ సంబంధాల బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు, ఇరాన్ ప్రజలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. ఈ విచారకర సమయంలో ఇరాన్‌కు అండగా ఉంటాం అని తెలిపారు.

# ఏపీలో 33 చోట్ల హింసాత్మక ఘటనలు

- డీజీపీకి సిట్ నివేదిక అందజేత
- 150 పేజీలతో కూడిన నివేదికను డీజీపీకి అందించిన సిట్
- ఏపీలో పోలింగ్ రోజున, ఆ తర్వాత హింసాత్మక ఘటనల దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు
- తిరుపతి, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన ఘటనలపై సిట్ దర్యాప్తు



**అమరావతి,మే 20 (వార్తాప్రభ) :** ఏపీలో ఎన్నికల పోలింగ్ రోజు, ఆ తర్వాత జరిగిన హింసపై సిట్ తన ప్రాథమిక నివేదికను డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు అందించింది. ఈ నివేదికను సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ డీజీపీకి అందజేశారు. మూడు జిల్లాల్లో రెండు రోజుల పాటు పర్యటించిన ఈ బృందం ఆదివారం అర్ధరాత్రి వరకు ప్రత్యేక దర్యాప్తు కొనసాగించింది. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు గుర్తించారు. ఈ దమనకాండపై రెండు రోజులపాటు విచారణ జరిన సిట్ అల్లర్లు జరిగిన ప్రాంతాలకు వెళ్లి పరిశీలించి విచారణ జరిపింది. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై సిట్ ఇచ్చిన 150 పేజీల నివేదికలో పలు కీలకాంశాలను పొందుపరిచింది. మూడు జిల్లాల్లో దాదాపు 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు తేల్చింది. పల్నాడు జిల్లాలోని 3 అసెంబ్లీ స్థానాల్లో 22 కేసులు, అనంతపురం జిల్లా తాడిపత్రిలో 7 కేసులు, తిరుపతి జిల్లాలోని 2 అసెంబ్లీ స్థానాల్లో 4 కేసులు నమోదైనట్లు సిట్ వెల్లడించింది. క్షేత్రస్థాయిలో పోలీసులు, బాధితులు, ఇతర వర్గాల నుంచి సాక్ష్యాలు సేకరించి నివేదిక రూపొందించినట్లు పేర్కొంది. 33 కేసుల్లో ఎఫ్‌ఐఆర్ ప్రకారం 1,370 మంది నిందితులుగా ఉన్నారని, ఇప్పటి వరకు 124 మంది అరెస్టయ్యారని తెలిపింది. మిగతావారిని కూడా అరెస్ట్ చేయాలని సూచించింది. రెండు వర్గాల ఘర్షణలు మరణాలకు కారణమై ఉండేవని తేల్చింది. కేసుల దర్యాప్తులోనూ తీవ్ర లోపాలు గుర్తించినట్లు సిట్ తన నివేదికలో పేర్కొంది. మరోవైపు నమోదైన ఎఫ్‌ఐఆర్‌లో కొత్త సెక్షన్లు చేర్చే అంశంపైనా సిట్ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. కొత్తగా ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయాలా? వద్దా అనే అంశంపైనా నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. హింస జరుగుతుందని తెలిసీ కొందరు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా సిట్ నిర్ధరించింది. స్థానిక నేతలతో కుమ్మక్కైన పోలీసులు హింస జరుగుతున్నా మిన్నకుండిపోయారని ఈ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కొందరు పోలీస్ అధికారులపైనా కేసులు నమోదు చేసే అవకాశం కనబడుతోంది. ఈ ఘటనల్లో ఉపయోగించిన రాళ్లు, కర్రలు, రాడ్లు వంటి సామగ్రికి సంబంధించిన ఆధారాలూ సేకరించిన సిట్ ఈ ఘటనలతో సంబంధం ఉన్న పలువురు రాజకీయ నేతల్ని సైతం అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలపైనా కొన్ని సిఫారసులు చేసినట్లు తెలుస్తోంది. ఈ నివేదికను డీజీపీ.. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ప్రభుత్వం ద్వారా అందించనున్నారు. ఈ ఘటనలపై పూర్తి నివేదికను ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని సిట్ కోరే అవకాశం ఉంది.

> పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో పోలింగ్ రోజున, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు జరిపింది. ఈ మేరకు 150 పేజీలతో ప్రాథమిక నివేదిక రూపొందించిన సిట్ ఆ నివేదికను నేడు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు సమర్పించింది. సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్ లాల్ నేడు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను కలిసి నివేదికను అందించారు. పోలింగ్ నేపథ్యంలో పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో 33 ఘటనలు జరిగినట్టు సిట్ గుర్తించింది. హింసాత్మక ఘటనలపై నమోదైన ఎఫ్ఐఆర్ ను పరిశీలించింది. స్థానికులు, పోలీసులను కూడా సిట్ సభ్యులు విచారించారు.

# జగన్ 151 ప్లస్ ధీమా వెనుక, ఆ రిపోర్ట్ కీలకం - అక్కడే బిగ్ ట్విస్ట్...!!



**విజయవాడ, మే 20 (వార్తాప్రభ) :** ఏపీలో అధికారం దక్కేదెవరికి. సీఎం జగన్ 2019 కంటే ఎక్కువ సీట్లతో అధికారంలోకి వస్తామంటూ ధీమా వ్యక్తం చేసారు. అసలు హోరా హోరీగా సాగిన ఎన్నికల సమరంలో ఇది సాధ్యమేనా అనే చర్చ రాజకీయంగా మొదలైంది. అయితే..జగన్ ఈ ప్రకటనకు ముందు చేసిన కసరత్తు...సేకరించిన సమాచారం..నివేదికల సారాంశం ఆసక్తి కరంగా కనిపిస్తోంది. కానీ, ఇక్కడే మరో ట్విస్ట్ ఉంది. దీంతో..అసలు ఫలితాల పైన మరింత ఉత్కంఠ పెరుగుతోంది.

**జగన్ అంచనాలతో..**

ఏపీలో ఈ నెల 13న పోలింగ్ జరిగింది. ఆ తరువాత మూడు రోజులకు జగన్ ఐ ప్యాక్ టీంతో సమావేశమయ్యారు. తొలి సారి ఎన్నికల తీరు పైన స్పందించారు. ఊహించని ప్రకటన చేసారు. 2019లో సాధించిన151 అసెంబ్లీ,22 ఎంపీ స్థానాల కంటే ఎక్కువ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. తమకు వచ్చే సీట్లను ప్రశాంత్ కిశోర సైతం ఊహించలేరని చెప్పుకొచ్చారు. మరో అయిదేళ్లు ఇంత కంటే మంచి పాలన అందిస్తామని జగన్ చెప్పారు. ఇక..జగన్ చెప్పిన లెక్కల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. కానీ, టీడీపీ నుంచి సహజసిద్ధమైన కౌంటర్ కనిపించలేదు. టీడీపీ నేతలు కొందరు తమదే గెలుపు అని చెబుతున్నా..జగన్ చెప్పిన లెక్క ఏంటనేదే ఇప్పుడు చర్చగా మారింది.

**జగన్ భారీ కసరత్తు..** అయితే, వైసీపీ ముఖ్య నేతలు మాత్రం జగన్ ఈ ప్రకటన ఆషామాషీగా చేయలేదని చెబుతున్నారు. పోలింగ్ కు ముందే ఎగ్జిట్ పోల్, ఓటింగ్ సరళి, ఓటర్ల పల్స్ తెలుసుకొనేందుకు సీఎం జగన్ పూర్తిగా నేతలను సిద్దం చేసారు. వైసీపీకి రాజకీయంగా సహకారం అందిస్తున్న ఐప్యాక్, సొంత మీడియా సంస్థ, నిఘా వ్యవస్థతో పాటుగా మరో మూడు సర్వే సంస్థలను రంగంలోకి దించారు. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సిబ్బందిని మోహరించారు. ప్రతీ కేటగిరిలో ఓటరు నాడి తెలుసుకొనేందుకు ఈ సిబ్బంది ప్రయత్నించారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక యాప్ ను వినియోగించారు. ఆ యాప్ ద్వారా ఓటరు తమ అభిప్రాయం వెల్లడించేలా సర్వే నిర్వహించారు. ఈ మొత్తం నివేదికలు మంగళవారం ఉదయం సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నాయి.

**జగన్ ధీమా వెనుక..** ఐప్యాక్ తో సహా అన్ని సంస్థల ముఖ్యులతో జగన్ సమావేశమయ్యారు. ప్రతీ పోలింగ్ బూత్ నుంచి నియోజకవర్గాల వారీగా వచ్చిన పోలింగ్ సరళిని అన్ని సంస్థల నివేదికలను పరిగణలకి తీసుకొని యావరేజ్ మద్దతు ఓటింగ్ శాతంతో లెక్కలు వేసారు. మహిళల్లో పెద్ద ఎత్తున మద్దతు..ఆశించిన వర్గాల నుంచి సపోర్ట్ దక్కిందనే నిర్ధారణకు వచ్చారు. కూటమి నుంచి గెలిచే స్థానాల పైన ఒక అంచనా కనిపించింది. ఆ తరువాతనే జగన్ ప్రకటన చేసినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే...పోలింగ్ ప్రక్రియ...కూటమి ఇచ్చిన పోటీ చూసిన వైసీపీ నేతలు జగన్ చెప్పినట్లుగా 151 పైగా గెలవటం సాధ్యమా అనే సంశయంలో కనిపిస్తున్నారు.అయితే, జగన్ ప్రచారం లేదా హైప్ కోసం ఇలాంటి ప్రకటనలు చేయరనేది మరో వాదన. దీంతో..తుది ఫలితాల పైన మరింత ఉత్కంఠ పెరుగుతోంది.

## ఏపీకి కొత్త పోలీసు అధికారులు... ఈసీ సస్పెండ్ చేసిన స్థానంలో నియామకం





**విజయవాడ, మే 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో జరిగిన ఘర్షణలకు బాధ్యులుగా చేస్తూ ఎలక్షన్ కమిషన్ పోలీస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. వారి స్థానంలో కొత్త వారిని నియమించింది. ఇందులో నర్సరావుపేట డీఎస్పీగా ఎం. సుధాకర్ రావు, గురజాల డీఎస్పీగా సీహెచ్ శ్రీనివాసరావు, తిరుపతి డీఎస్పీగా రవిమనోహర చారి, తిరుపతి ఎస్బీ డీఎస్పీగా ఎం. వెంకటాద్రి, తాడిపత్రి డీఎస్పీగా జనార్ధన్ నాయుడు లను ఈసీ పోస్టింగ్ ఇచ్చింది. తిరుపతి ఈస్ట్ డీఎస్పీగా రవిమనోహరాచారీ నియామకం అయ్యారు. అల్లర్లు అట్టడి చేయడంలో విఫలం అయ్యారంటూ సురేంద్రరెడ్డిపై ఈసీ వేటు వేసింది. అలిపిరి సీఐగా రామరాం నియామకం చేయగా.. తిరుపతి ఎస్బీ డీఎస్పీ వెంకటాద్రి, సీఐగా విశ్వనాథ చౌదరిలను నియమించింది. అలాగే, తాడిపత్రిలో జరిగిన అల్లర్లను కట్టడి చేయడంలో విఫలం అయ్యారంటూ గంగయ్యపై ఈసీ వేటు వేసింది. అతడి స్థానంలో డీఎస్పీగా జనార్ధన్ నాయుడిని ఎన్నికల కమిషన్ పోస్టింగ్ ఇచ్చింది. తాడిపత్రి పట్టణ సీఐగా నాగేంద్రప్రసాద్ నియామకం అయ్యారు.

# 'బిజెపి' కోడ్ ఉల్లంఘనలపై ఈసీఐకు ఏచూరి లేఖ

**న్యూఢిల్లీ,మే 20 (వార్తాప్రభ) :** బిజెపి నాయకుల ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రధాన ఎన్నికల కమిషన్(ఈసీఐ)కు లేఖ రాశారు. ఈ మేరకు లేఖను ఎక్స్ ద్వారా పోస్టు చేస్తూ.. ఎన్నికల సంఘం వారిపై వెంటనే చర్య తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే బిజెపి నాయకులపై అనేక ఫిర్యాదులు చేశామని పేర్కొన్నారు. బిజెపి నాయకులు చేసిన పచ్చి అబద్ధాలు, కల్పితాలు, భయాన్ని పెంచడం మరియు బహిరంగంగా మతపరమైన విద్వేష ప్రసంగాలను ఈ ఫిర్యాదులలో ప్రధానంగా పేర్కొన్నామని తెలిపారు. ఇప్పటికీ ఈ ఫిర్యాదులలో ఏ ఒక్కదానిలోనూ ఈసీఐ దోషులను శిక్షించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రికి వ్యతిరేకంగా చేసిన ఫిర్యాదులో ఈసీఐ పూర్వాపరాల నుండి నిష్క్రమించి, మోడీకి నోటీసు పంపడానికి బదులుగా బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు నోటీసు పంపిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి, బిజెపి ఇతర నాయకులు పదేపదే ఉల్లంఘనలు చేయడం ద్వారా బిజెపిపై ఈ నోటీసు ఎటువంటి ప్రభావం చూపలేదని వెల్లడైందని పేర్కొన్నారు. బిజెపికి చెందిన చాలా మంది నాయకులు ఇప్పుడు ముస్లిం వ్యతిరేక ప్రసంగాలతో ముస్లిం సమాజంపై ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. లేఖలో బిజెపి నాయకులు చేసిన ప్రసంగాలను ఆయన ప్రస్తావించారు.

**విద్వేష ప్రసంగాలు :** 1. 2024 మే 16న ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, "ఎస్పీ మరియు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, రామ్ లల్లా మళ్లీ టెంట్‌లోకి వస్తారని, వారు రామ మందిరంపై బుల్డోజర్ నడుపుతారని" అన్నారు. 2. మే 17, 2024న సరన్‌లో జరిగిన ర్యాలీలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ "ఇది కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలలో భాగమని అన్నారు. ముస్లింలకు మాత్రమే




లబ్ధి చేకూరేలా మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల కోటాలను కొల్లగొట్టి ముస్లింలకు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయి. 3. మే 18న సివాన్‌లోని రఘునాథ్‌పూర్‌లో జరిగిన ఎన్నికల సమావేశంలో అస్సాం ముఖ్యమంత్రి, బిజెపి స్టార్ క్యాంపెయినర్ హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ "ఎన్‌డిఎ తిరిగి అధికారంలోకి వస్తే, యుసిసిని తీసుకువస్తుంది. "నాలుగు పెళ్లిళ్ల వ్యాపారానికి" స్వస్తి చెబుతాం. మదర్సాల గురించి మాట్లాడుతూ.. "మేము ముల్లాలను ఉత్పత్తి చేసే దుకాణాలను మూసివేస్తాము" అని కూడా అన్నారు. తాము ఇంతకుముందు ఈసీఐకి చేసిన ఫిర్యాదులపై చర్య తీసుకోవాలనే డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తూ, పైన పేర్కొన్న ఫిర్యాదులకు సంబంధించి నరేంద్ర మోడీ, యోగి ఆదిత్యానాథ్, హేమంత బిశ్వాస్‌లపై తక్షణమే చర్య తీసుకోవాలని ఆయన కమిషన్‌ను కోరారు. ఉన్నత పదవుల్లో ఉన్నవారు నేరస్థులుగా ఉన్న సందర్భాల్లో నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడంలో విఫలమైతే, ఈసీఐ యొక్క నిష్పాక్షికత ప్రశ్నార్థకంగా మారుతుందని మరియు దాని విశ్వసనీయత దెబ్బతింటుందని ఆయన కమిషన్‌ని హెచ్చరించారు.

## విమానాశ్రయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి : సిఎస్ జవహర్‌రెడ్డి




**భోగాపురం (విజయనగరం), మే 20 (వార్తాప్రభ) :** విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డు విమానాశ్రయ నిర్మాణ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఎయిర్‌పోర్టు టెర్మినల్ భవనం, రన్‌వే, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ భవనాలు, ఇతర నిర్మాణ పనులను ఆయన సందర్శించారు. ఎయిర్‌పోర్టు ప్లాన్లను పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించిన అంశాలను జిఎంఆర్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటివరకు జరిగిన పనులపట్ల జవహరరెడ్డి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్, జిఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ సిఇఓ మనోమరు రారు, ప్రాజెక్టు హెడ్ బిహెచ్.ఎ.రామరాజు, ఇతర ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ రోజున పిఠాపురం, కాకినాడలో భారీగా అల్లర్లు... ఇంటెలిజెన్స్ నివేదిక



**విజయవాడ, మే 20 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్‌లో మళ్లీ టెన్షన్? ఫలితాల వెల్లడి రోజు ఏం జరుగుతుందోనన్న టెన్షన్ చాలామందిని వెంటాడుతోంది. నిఘా వర్గాల సమాచారం మేరకు రెండు నియోజకవర్గాల్లో హింస జరిగే అవకాశమున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా జనసేన అధినేత పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం ఒకటైతే, మరొకటి కాకినాడ. ఏపీలో శాసనసభతోపాటు లోక్ సభకు ఎన్నికలకు ఒకే విడత మే 13న ఎన్నికలు జరిగాయి. దాని తర్వాత సమస్యాత్మక ప్రాంతాల్లో హింస రేగింది. ఎన్నికల ముగిసిన తర్వాత కొన్ని ప్రాంతాలలో అభ్యర్థులపై దాడులు, ఆఫీసులు ధ్వంసం చేయడం జరిగింది. పరిస్థితి గమనించిన ఎన్నికల సంఘం ఆయా నియోజకవర్గాల్లో 144 సెక్షన్ విధించింది. అంతేకాదు పోలింగ్ తర్వాత బలగాలు అక్కడే ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో పరిస్థితులు శాంతించాయి. తాజాగా నిఘా వర్గాల నుంచి ఎన్నికల సంఘానికి కీలక నివేదిక అందినట్టు వార్తలు వస్తున్నాయి. కౌంటింగ్ నేపథ్యంలో పిఠాపురం, కాకినాడ నియోజకవర్గాల్లో హింస చోటు చేసుకునే అవకాశముందన్నది దాని సారాంశం. కాకినాడ సిటీ నియోజకవర్గంలోని ఏటిమొగ, దుమ్ములపేట, రామకృష్ణారావుపేట ప్రాంతాల్లో ఘర్షణలు జరగవచ్చని తెలిపింది. దీంతో ఆయా ప్రాంతాలపై ఈసీ కన్నేసింది. అక్కడ బలగాలను మోహరించింది. 2019 ఎన్నికల సమయంలో ఆయా ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని నిఘా వర్గాలు గుర్తుచేశాయి. అలాగే జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురంలో ఘర్షణలు చోటు చేసుకునే అవకాశముందని తెలిపింది. దీంతో ఎన్నికల సంఘం సీఐఎస్ఎఫ్, సీఆర్పీపీఎఫ్, ఏపీఎస్పీ, లోకల్ పోలీసులను మోహరించింది. ఎలాంటి ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఎన్నికల సమయంలో కాకినాడ వైసీపీ అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి- జనసేన అధినేత పవన్ కల్యాణ్ మధ్య మాటలయుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో ఇంటెలిజెన్స్ నివేదిక రావడంతో ఈసీ అలర్ట్ అయ్యింది.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీమతి వి జ్యోతిర్మయి



**విజయవాడ పశ్చిమ,మే 20 (వార్తాప్రభ) :** దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సోమవారం హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి జస్టిస్ వి.జ్యోతిర్మయి కుటుంబసభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి ఆలయమునకు వచ్చారు. వీరికి ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ వారు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు.

## ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేప



**సిరిసిల్ల,మే 20 (వార్తాప్రభ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ కార్యాలయంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జోగినపల్లి భాస్కర్ రావు రూ. 7 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. జిల్లాలోని గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటేష్ సుమారు నాలుగున్నర లక్షలతో నిర్మించిన స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ బిల్లు కోసం నాలుగు నెలలుగా తిప్పుతూ, చీఫ్ ప్లానింగ్ అధికారికి పంపించడం కోసం ఎనిమిది వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీనితో వెంకటేష్ ఏసీబీని ఆశ్రయించినట్టు ఏసీబీ డీఎస్పీ వివి రమణమూర్తి తెలిపారు. అనంతరం ఏసీబీ అధికారులు పథకం ప్రకారం వల వేయడంతో సోమవారం రూ. 7 వేలు నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా భాస్కర్ రావు ను పట్టుకున్నారు. భాస్కర్ రావును అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు. అవినీతి అధికారులతో పీడించబడుతున్న బాధితులు ఏసీబీ డీఎస్పీ 9154388954, సర్కిల్ ఇన్స్పెక్టర్లు 9154388955, 9154388956 నెంబర్లను సంప్రదించాలని ఈ సందర్భంగా డీఎస్పీ రమణమూర్తి సూచించారు.

## ■ వార్తాప్రభ - పంచాంగం ■

**మంగళవారము, మే 21, 2024**

**రాహుకాలం** - 15:28 నుండి 17:06 వరకు

**యమగండం** - 08:58 నుండి 10:35 వరకు

**అమృత ఘడియలు** - 22:14 నుండి 23:58 వరకు

**దుర్ముహూర్తం** - 08:08 నుండి 08:59 వరకు

**తిథి** - త్రయోదశి 17:40 వరకు

**నక్షత్రం** - చిత్తా 05:45 వరకు



## వార్తాప్రభ - రాశిఫలాలు




**రాశిఫలాలు 21 ఏప్రిల్ 2024:**

**మేష రాశి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు కష్టంగా ఉంటుంది. మీ పనిలో చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి రావొచ్చు. మీరు ఆ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి. వాటిని ఓర్పుతో పరిష్కరించుకోవాలి. ఈరోజు మీకు సహనం, స్థిరత్వం అవసరం. మీ వ్యక్తిగత జీవితంలో కూడా కొంత ఒత్తిడిని ఎదుర్కోవాల్సి రావొచ్చు. మీ భాగస్వామితో కమ్యూనికేషన్‌లో ఉంటూ వారికి మద్దతు ఇవ్వాలి.

**వృషభ రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. మీ పనిలో జాగ్రత్తగా ఉండాలి. ప్రత్యర్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎవరినీ ఎక్కువగా నమ్మకూడదు. ఈరోజు మీరు ప్రతిదానికి స్పందించాల్సిన అవసరం లేదు. మీరు ప్రశాంతంగా ఉండటం ద్వారా కుటుంబ వివాదాలను నివారించొచ్చు. కోపం మీ పనిని పాడు చేస్తుంది. మీకు డబ్బు కొరత ఉన్నందున మీ ఖర్చులపై నిఘా ఉంచాల్సి ఉంటుంది. మీరు మానసికంగా దృఢంగా ఉంటే అది సహాయపడుతుంది. మీకు నచ్చిన ప్రదేశంలో కొంత సమయం గడపడానికి ప్రయత్నించాలి.

**మిధున రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు చాలా మంచిగా ఉంటుంది. ఈరోజు మీరు రోజంతా అనేక విజయాలు పొందొచ్చు. మీ కార్యాలయంలో ఆర్థిక ప్రయోజనాలను పొందొచ్చు. మీ పని పట్ల పూర్తిగా విధేయతతో ఉండాలి. మీ మాటలపై విశ్వాసం కలిగి ఉండాలి. మీ భాషను నియంత్రించాలి. ఈరోజు ఉద్యోగస్తులు ఆఫీసు రాజకీయాలకు దూరంగా ఉండి తమ పనిపై ఏకాగ్రత వహించాల్సి ఉంటుంది. మీరు మీ ప్రియమైన వారితో సమయం గడపడానికి అవకాశం లభిస్తుంది. మీ వినోదం కోసం డబ్బు ఖర్చు చేయొచ్చు. ఈరోజు అవివాహ వ్యక్తులు మంచి వివాహ ప్రతిపాదనను పొందొచ్చు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు చాలా మంచిగా ఉంటుంది. ఈరోజు మీరు కొన్ని కొత్త, ప్రత్యేకమైన అనుభవాలను ఎదుర్కోవాల్సి రావచ్చు. ఈరోజు మీ ఆనందం, సంతృప్తి స్థాయి చాలా ఎక్కువగా ఉండొచ్చు. మీ జీవితంలో కొత్త, అద్భుతమైన స్థాయిలను సాధించే అవకాశాన్ని పొందొచ్చు. మీ కుటుంబం, స్నేహితుల మద్దతు ఈరోజు మీకు చాలా సహాయపడుతుంది. మీ పనిలో విజయం సాధించొచ్చు. మీ కుటుంబంతో సమయాన్ని గడపడానికి అవకాశం లభిస్తుంది. ఈరోజు మీ సంపద స్థాయి కూడా చాలా ఎక్కువగా ఉండొచ్చు. మీ ఖర్చులతో మీకు ఎలాంటి సమస్య ఉండదు.

**సింహ రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు కాస్త కష్టంగా ఉంటుంది. మీ మనసులో రకరకాల ఆలోచనలు రావొచ్చు. కుటుంబానికి సంబంధించిన ఏదైనా సమస్య మిమ్మల్ని ఇబ్బంది పెట్టొచ్చు. మాట్లాడకుండా గొడవ పెట్టుకునే బదులు సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తే మంచిది. ఉద్యోగస్తులు తమ పనుల్లో నిమగ్నమై ఉంటారు. మీరు డబ్బు సంబంధిత విషయాలలో ప్రయోజనం పొందొచ్చు.

**కన్య రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు కష్టతరంగా ఉంటుంది. మీ ఆలోచనలు, చర్యలపై శ్రద్ధ వహించాలి. ఎందుకంటే ఈరోజు మీరు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ భావోద్వేగాలను సమతుల్యంగా ఉంచుకోవాలి. మీ సంబంధాలపై దృష్టి పెట్టాలి. మీ ఇంటి విషయాలపై కూడా శ్రద్ధ వహించాలి. మీ ఆరోగ్యాన్ని విస్మరించకూడదు. ఈరోజు మీరు కొత్త సవాళ్లను ఎదుర్కొనే రోజు కావొచ్చు. మీ పనికి కొత్త ఊపు తీసుకురావాలి. మీ నిర్ణయాలు ఆలోచనాత్మకంగా తీసుకోవాలి. ఈరోజు మీ వ్యాపారానికి సంబంధించిన విషయాలపై కూడా శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. మీ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈరోజు మీకు 79 శాతం వరకు అదృష్టం లభిస్తుంది. పరిహారం : ఈరోజు విష్ణువును పూజించాలి.

**తులా రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు చాలా మంచిగా ఉంటుంది. మీ కృషి, తెలివితేటలతో మీ పనిని పూర్తి చేసే అవకాశం మీకు లభిస్తుంది. మీ ప్రత్యర్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఈరోజు మీరు ప్రతి అంశంపై మీ అభిప్రాయాన్ని తెలియజేయాల్సిన అవసరం లేదు. మీ కోపాన్ని నియంత్రించుకోవడానికి ప్రయత్నించాలి. ఎందుకంటే కోపంతో ఏదైనా పని చేస్తే, అది ప్రతికూల పరిణామాలను కలిగిస్తుంది. మీరు డబ్బు కొరతను ఎదుర్కోకుండా మీ ఖర్చులపై శ్రద్ధ వహించాలి. మీరు మానసికంగా దృఢంగా ఉంటే అది సహాయపడుతుంది. మీకు నచ్చిన అభిరుచిపై కొంత సమయం గడపడానికి అవకాశం లభిస్తుంది. మీ ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలి.

**వృశ్చిక రాశి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు చాలా మంచిగా ఉంటుంది. మీ పనిలో ఉన్నతాధికారులను మెప్పించే అవకాశం కూడా మీకు లభిస్తుంది. మీ యజమాని మీ పనిని మెచ్చుకోవచ్చు. ముందుకు సాగడానికి మిమ్మల్ని ప్రోత్సహిస్తారు. వ్యక్తిగత సంబంధాలకు కూడా ఈరోజు చాలా అనుకూలమైన రోజు. మీ స్నేహితులతో సంభాషించే అవకాశాన్ని పొందుతారు. ఆరోగ్యానికి సంబంధించి మీకు పెద్దగా సమస్యలు ఉండవు. మీ పనిపై పూర్తిగా దృష్టి పెట్టడానికి సిద్ధంగా ఉంటారు. వ్యాపారంలో కొత్త ప్రణాళికలను అనుసరించడం ద్వారా, మీ పనిలో పురోగతి సాధించగలరు. మీ ఆదాయం కూడా పెరుగుతుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు చాలా కష్టంగా ఉంటుంది. ఈరోజు మీరు కొన్ని అనిశ్చితి సమస్యలను ఎదుర్కోవచ్చు. మీ వ్యాపారాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సి రావొచ్చు. మీ పురోగతికి ఆటంకం కలిగించే మీ పని గురించి మీరు ఒత్తిడికి గురవుతారు. మీ పనిలో సరైన నిర్ణయాలు తీసుకోవాల్సి రావొచ్చు. ఇది మీ భవిష్యత్తును స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈరోజు మీ వ్యక్తిగత జీవితంలో మంచి సమయానికి నాంది కావొచ్చు. మీ కుటుంబం, స్నేహితులతో సమయాన్ని గడపడానికి అవకాశం పొందొచ్చు. ఇది మీకు ఆనందాన్ని ఇస్తుంది. ఈరోజు మీకు, మీ ప్రియమైన వారి మధ్య పెరుగుతున్న స్నేహానికి సంకేతం కావొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు గొప్ప రోజు అవుతుంది. మీ పనిలో గొప్ప విజయాన్ని పొందుతారు. మీకు మంచి ఆదాయం వస్తుంది. ఈరోజు మీ స్నేహితులతో సరదాగా గడిపే అవకాశం ఉంటుంది. మీ భాషపై నియంత్రణను కొనసాగించాలి. ఉద్యోగులు ఈరోజు కార్యాలయ రాజకీయాలకు దూరంగా ఉండాలి. లేకుంటే మీరు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి రావొచ్చు. మీ ప్రియమైన వారితో సాయంత్రం సమయం గడపాలి. మీ వినోదం కోసం డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈరోజు, వివాహానికి అర్హులైన వ్యక్తులు మంచి ప్రతిపాదనను పొందొచ్చు. ఈరోజు మీరు కొత్త వాహనం లేదా గృహోపకరణాన్ని కొనుగోలు చేయొచ్చు. మీ అదృష్టంతో చాలా సంతోషంగా ఉండాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు చాలా ఆందోళనకరంగా ఉంటుంది. ఈరోజు మీ పనిలో ఇబ్బందులను ఎదుర్కోవచ్చు. మీ లక్ష్యాలను సాధించడానికి మీరు మరింత కృషి చేయాల్సి రావొచ్చు. మీరు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు మీ దినచర్యలో మార్పులు చేయాల్సి రావొచ్చు. మీ ఉన్నతాధికారులు మీ పని గురించి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. మీరు రాబోయే కాలంలో మరింత విజయాన్ని పొందేందుకు మీ పై అధికారుల నుండి మీకు మద్దతు అవసరం కావొచ్చు. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో సమయాన్ని గడపాల్సి రావొచ్చు. ఇది మీ జీవితంలో మరింత ఆనందం, శ్రేయస్సును తెస్తుంది. మీ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సి ఉంటుంది.

**మీన రాశి వారి ఫలితాలు :** ఈ రాశి వారికి ఈరోజు చాలా మంచి రోజు అవుతుంది. మీ పనిలో గొప్ప విజయాన్ని పొందుతారు. మీరు జీవితంలోని అన్ని రంగాలలో పురోగతి సాధిస్తారు. మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే, మీరు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ బంధువుల నుండి ప్రత్యేక బహుమతిని పొందొచ్చు. మీ వైవాహిక జీవితం కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉద్యోగులు ఈరోజు తమ పనిలో చాలా బిజీగా ఉంటారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వ్యక్తులు ఈరోజు కొన్ని శుభవార్తలను అందుకుంటారు.

# జీవవైవిధ్య-పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

● ఘనంగా జిల్లాస్థాయి పర్యావరణ పోటీలు






**కాకినాడ,మే 20 (వార్తాప్రభ) :** జీవవైవిధ్య పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ సంచాలకులు డా. కె.వి.ఎస్.జి మురళీకృష్ణ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి మరియు వృక్ష శాస్త్ర విభాగం పి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పర్యావరణ పోటీలు ఆదివారం నాడు స్థానిక పి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 4వ తరగతి నుండి డిగ్రీ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్య కార్యదర్శి బి.వి.ఎ మ.కృష్ణమూర్తి ఆదేశలను అనుసరించి ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ పోటీలకు జిల్లాలో ఉన్న 52 పాఠశాలలు కళాశాలలు నుండి 273 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జీవవైవిధ్య అవగాహనా సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్టీయూకె సంచాలకులు ప్రముఖ పర్యావరణవేత్త డా. కె.వి.ఎస్.జి మురళీకృష్ణ మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు భారతదేశం జీవవైవిధ్య పరంగా అతి బలమైన దేశమని, ఇది ప్రపంచ దేశాలతో పోలిస్తే 17వ స్థానంలో ఉన్నదని తెలిపారు ఇక్కడ సుమారు 1200 పక్షి జాతులు,వివిధ జంతువులు ఉన్నాయన్నారు.ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త వై.శివ ప్రసాద్ మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవ వైవిధ్యానికి నష్టం కలిగించే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని వివిధ వృక్షజాతులు పరిరక్షించాలని పిలుపునిచ్చారు.జాతీయ స్థాయి లో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం ఈనెల 22, 23 తేదిలలో ఆంధ్ర విశ్వ విద్యాలయం,విశాఖపట్నం నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఎన్.వీరభద్రరావు , వి.ఎస్.వి రమణ మూర్తి, పిల్లి గోవిందరాజులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 22న మండల సర్వసభ్య సమావేశం -ఎంపీడీవో విజయ్ కుమారి

**విస్సన్నపేట,మే 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపీడీవో విజయ కుమార్ తెలిపారు. అన్ని శాఖల అధికారులకు ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించామన్నారు.

# పాశం సొసైటీ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్ కార్యక్రమం





**గుంటూరు, మే 20 (వార్తాప్రభ) :** స్థానిక అమరావతి రోడ్డులో గల అన్నదాన సమాజం నందు 2024 సంవత్సరం లో 10 వ తరగతి పరీక్షలలో 500 మార్కులు పైన సాధించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ తో పాటుగా మెమొంటో మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. దీనితో పాటు ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషన్ స్పీకర్ సెంట్రల్ జిఎస్టి డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ బి రాజేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశం అందజేశారు. చిన్నతనం నుండి చదువులో రాణిస్తూ మంచి ఉన్నత స్థానానికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులలో బద్ధకం వదులుకొని చదువు నందు చిన్నతనం నుండే శ్రద్ధ పెట్టి చదివి మంచి భవిష్యత్తు పొందాలన్నారు. తాను కూడా ఒక సామాజిక వర్గం నుండి వచ్చిన వాడినని తెలిపారు. కార్యక్రమంలో మరొక అతిథి బిసి మహాజన రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్తులో మంచి ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులను వృద్ధాప్యంలో బాగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి మీద ఉన్నదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాసరావు యాదవ్ మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా నిరుపేదలు నివసించేటటువంటి ప్రాంతాలలో దుప్పట్లు పంపిణీ, ఆహార పొట్లాలు, దుస్తులు అందజేయడం, పేద విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వడం తో పాటుగా బాగా చదివే విద్యార్థులకు తగిన పారితోషకాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అని కొనియాడారు. గత మూడు సంవత్సరాలుగా విద్యారంగంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్లతోపాటు గా ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. నాన్నగారు స్వర్గీయ పాశం రవీంద్ర యాదవ్ చూపించిన అడుగుజాడలలో నడుస్తూ వారు చేసిన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ఎడ్యుకేషన్ సొసైటీ నడపడం జరుగుతుందని సొసైటీ సభ్యులు కోశాధికారి ఆనంగి రాణి రుద్రమదేవి, కార్యదర్శి పాశం శ్రీ కృష్ణదేవరాయ యాదవ్, అధ్యక్షులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో ఓ బి సి రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల వర ప్రసాద్ యాదవ్, ఇంజనీర్ మాదాసు నాగేశ్వరరావు, టీచర్లు గణేష్, నరసింహారావు, ఆనంగి శ్రీనివాస్ యాదవ్, సభ్యులు వెంకటరత్న శోభ, మరియు శ్రీకృష్ణ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంధాలయంలో చిత్రలేఖనం పోటీలు..




**కాకినాడ,మే 20 (వార్తాప్రభ) :** జిల్లా కేంద్ర గ్రంథాలయం - కాకినాడలో సోమవారం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులచే పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఉపాధ్యాయులు ఎమ్. సత్య బాల విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ బోధించడం జరిగినది. విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు టీవీస్. లక్ష్మి కుమారి విద్యార్థులకు కథలు చెప్పడం జరిగినది. విశ్రాంత ఉపాధ్యాయులు కేసరి శ్రీనివాసరావు, ఎస్వీ. రమణ మూర్తి విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిఎల్ఎన్ఎస్వీ. ప్రసాద్,జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయాధికారి ఇన్ ఛార్జ్ కె.కిషోర్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది డి. రవి కుమార్,ఏవీఎస్. నాగేంద్ర కుమార్,జి.దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మానవత లో వైభవంగా జరిగిన తాతా కిరణ్మయి 10 వ పుట్టినరోజు వేడుకలు




**హనుమాన్ జంక్షన్,మే 20 (వార్తాప్రభ) :** మానవతా స్వచ్ఛంద సేవ హనుమాన్ జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో మానవతా గౌరవ సలహాదారుడు బెజవాడ శ్రీరామ మూర్తి మనవరాలు తాతా కిరణ్మయి 10 వ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం మానవతా కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మానవతా సభ్యులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. మానవతా సభ్యులందరూ కిరణ్మయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మానవతా రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, మానవత గౌరవ సలహాదారులు బెజవాడ శ్రీరామమూర్తి , కిరణ్మయి తల్లిదండ్రులు తాతా వెంకట కృష్ణ, లావణ్య , అధ్యక్షులు కూరెళ్ల సుబ్బాచారి , సెక్రటరీ కళ్ళేపల్లి నారాయణరావు ,పాబోలు గణేష్ బాబు, వడ్డి రాజేశ్వరరావు, డైరెక్టర్స్ గంటా సత్యనారాయణ , జన్యావుల వీర వెంకట సత్యనారాయణ, దయాల ప్రభాకరరావు, గోళ్ళ మల్లికార్జునరావు, బాణాల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో చిరంజీవిగా గణేష్



**కాకినాడ,మే 20 (వార్తాప్రభ) :** తాను మరణించి మరో ఇద్దరికి చూపునిచ్చి చిరంజీవిగా విత్తనాల గణేష్ నిలిచారని జిల్లా 106 గవర్నర్ అలై.వనుం శ్రీనివాస్ అన్నారు.ఈనెల 7వ తేదీన మోటార్ సైకిల్ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై గణేష్ మృతి చెందడంతో గణేష్ బంధువులను వనుం శ్రీనివాసరావు సంప్రదించి నేత్ర దానంకు ఒప్పించడంతో కాకినాడలో గల రెడ్ క్రాస్ ఐ బ్యాంక్ లో గణేష్ నేత్రాలు దానం చేసారు.దీంతో గణేష్ బంధువులను పలువురు అభినందించారు. నేత్ర దానం చేసే విధాంగా మృతుని బంధువులను చైతన్య పరచడంలో సఫలీకృతుడైన వనుం శ్రీనివాసరావు సమాజ సేవకు అంకితమై నిరుపేదలకు , కుష్టు రోగులకు,వైద్య సేవలు అందించడమే కాకుండా, వారికి నిత్యావసర వస్తువుల సమకూర్చడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న జిల్లా గవర్నర్ 106 వనుం శ్రీనివాసరావు సేవలను కూడా రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కొనియాడారు.



**హార్ట్ స్ట్రోక్ కి గురైయి హార్ట్ కి స్టంట్స్ వేసి శస్త్ర చికిత్స అనంతరం రమేష్ హాస్పిటల్ లో కోలుకుంటున్న కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ బందరు పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ని పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు మరియు టీడీపీ నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి కొలుసు పార్థసారథి**

-విజయవాడ,మే 20 (వార్తాప్రభ) :

# పులకరించిన ఆత్మీయత...

● కష్టపడ్డాం విజయం సాధింస్తున్నాం ● కాకినాడ రూరల్ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశంలో వక్తలు




**కాకినాడ రూరల్,మే 20 (వార్తాప్రభ) :** సీటు రాలేదని నిరాశ చెందలేదు అధినేత చంద్రబాబు నాయుడు మాట వేధ వాక్కులా భావించి పొత్తు ధర్మంలో జనసేన అభ్యర్థి గెలుపుకు తెలుగుదేశం కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సూచనలతో అహర్నిశలు కష్టపడ్డాం రేపు విజయం సాధిస్తున్నమని కాకినాడ రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం లో పలువురు నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం రూరల్ మండలం సర్పవరం జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి నియోజక వర్గంలో రెండు మండలాల, గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రతిపక్షం లో ఉండి పాలక పార్టీ పెట్టిన అనేక ఇబ్బందులను ఎదుర్కొని నిలబడ్డమని రూరల్ నియోజకవర్గానికి తమ నాయకుకు పిల్లి సత్యనారాయణ మూర్తి, అనంతలక్ష్మి దంపతులకు సీటు వస్తుందని ఆశించామని, దానికి గల కారణం గతంలో వారు చేసిన అభివృద్ధి, కార్యకర్తల పట్ల వారు చూపించిన ప్రేమాభిమానాలు అని, అయితే రాష్ట్ర పెద్దల నిర్ణయం మేరకు రూరల్ సీటు జనసేన కు కేటాయించారని, పార్టీ పెట్టిన నాటి నుండి దాదాపు నాలుగు దశాబ్దాలుగా సైకిల్ గుర్తు లేకుండా ఎన్నికలకు వెళ్లిన ఈ ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని జనసేన అభ్యర్థి గెలుపుకు పనిచేసామని, రానున్నది ఉమ్మడి ప్రభుత్వం మనదేనని, చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారని , గతం వలే మన గ్రామాలను మళ్ళీ అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ఏకకంఠంతో నినాదాల చేసారు.

**తగిన ప్రాధాన్యత కల్పించాలి...** రూరల్ నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు తీర్మానం.. నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉండి తెలుగుదేశం పార్టీలో కీలకంగా పనిచేసిన పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి దంపతులకు ప్రభుత్వం వచ్చిన తరువాత తగిన ప్రాధాన్యత కల్పించాలని ఏక కంఠంతో కోరారు. పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయించచిన చిన్న చిన్న మనస్పర్ధలు వచ్చినా కాకినాడ రూరల్ నియోజక వర్గంలో అటువంటివి రాకుండా తెలుగుదేశం క్యాడర్ అంతా ఒకే మాటపై పిల్లి సత్యనారాయణ ఆదేశాలకు కట్టుబడి జనసేన గెలుపుకు కృషి చేశామని, రూరల్ నియోజకవర్గ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, ఇతర నియోజక వర్గాలకు ఆదర్శంగా నిలిచామని ఇంత పెద్ద ఎత్తున కృషి చేసిన పిల్లి దంపతులకు సముచితమైన స్థానం చంద్రబాబు కల్పిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.

**అందరి నోటా అదే మాట..** సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, వివిధ పదవులు నిర్వహించిన మాజీ నేతలు మాట్లాడుతూ రూరల్ నియోజక వర్గం లో కూటమి అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన పిల్లి దంపతులకు ఎంఎల్సి పదవి ఇచ్చి గౌరవించాల్సిన అవసరం పార్టీ పెద్దలకు ఉందని ఈ నియోజవర్గంలో పార్టీ భవిష్యత్తు, కార్యకర్తల బలోపేతానికి ఒక స్పష్టమైన పదవి పిల్లి దంపతులకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**నిలబడ్డాం, నిలబడతాం..** నాలుగు దశాబ్దాలు రాజకీయ అనుభవం ఉండి, రూరల్ ల్లో పెద్ద క్యాడర్ కల్గి,నియోజక వర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి, కార్యక్రమాలు చేసిన పిల్లి దంపతులకు సీటు రాకపోవటం ఒకింత భాద కలిగించినా పిల్లి దంపతుల ఆదేశాలు మేరకు నియోజక వర్గంలో నిలబడ్డామని, ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా నిలబడి పార్టీ గెలుపుకు కష్టపడ్డానని రానున్నది చంద్రబాబు ప్రభుత్వం కాబట్టి తమ నాయకులకు కచ్చితంగా పార్టీ గుర్తించి ఒక ప్రతి ష్ఠాత్మకమైన పదవి ఇచ్చి గౌరవించాల్సిన అవసరం పార్టీ పెద్దలకు ఉందని సమావేశంలో పలువురు నాయకులు కార్యకర్తలు కోరారు.

**మీరు ఉన్నారు కాబట్టి మేము ఉన్నాం - మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి**

నియోజక వర్గంలో ప్రతీ ఒక్కరూ మమ్మల్ని మీ కుటుంబ సభ్యులు గా చూస్తారు కాబట్టే మేము ఈ స్థాయిలో ఉన్నామని మీ ప్రేమాభిమానాలు రానున్న రోజుల్లో కూడా మాపై ఉండాలని మీకు తోడుగా అన్నివేళలా ఉండటానికి మేము సిద్ధంగా ఉంటామని రూరల్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. పొత్తులో భాగంగా మనకు సీటు రాకపోయినా అధినేత చంద్రబాబు, నియోజక వర్గంలో మా మాటపై నమ్మకంతో జనసేన గెలుపుకు కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని, రానున్నది చంద్రబాబు ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తుందని, కష్ట పడ్డ ప్రతీ కార్యకర్తను, నాయకులను ఆయా గ్రామాలను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి చేస్తామని అన్నారు.

**నా జీవితంలో ఓటు అడగలేదు... ఈసారి గెలిపించమన్నాను - పిల్లి సత్యనారాయణ**

నా నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడు నాకు ఓటు వేయమని నేను ఏనాడు నియోజక వర్గంలో ప్రజల్ని అడిగింది లేదని కానీ నేడు కూటమి అభ్యర్థి పంతం నానాజీ ను గెలిపించాలని నియోజకవర్గం లో ప్రతీ గడప తిరిగి అర్థించానని దానికి గల కారణం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని విస్తృతంగా ప్రచారం చేసానని, ఒక దుర్మార్గుడైన జగన్ చంద్రబాబు ను జైలు లో పెట్టిస్తే ఎటువంటి ఆలోచన లేకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు తాను అభిమానిగా మారి పొత్తులో బాగంగా జనసేన గెలుపు తన గెలుపుగా భావించానని అందుకే నేను మొదటి సారి ఓటు అభ్యర్థించానని నా నాయకుడు చంద్రబాబుకు అండగా నిలిచిన పవన్ కళ్యాణ్ గౌరవం నిలబెట్టాల్సిన అవసరం తనకు ఉందని అందుకే భేషరతుగా మద్దతు తెలిపి జనసేన గెలుపు తన గెలుపుగా శక్తి వంచన లేకుండా పని చేసానని అన్నారు. ఇదే జోష్ తో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత నియోజక వర్గంలో అభివృద్ధి చేద్దామని, అదే విధంగా కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారింది సమస్యలు మొదలైనవి!!

■ వ్యర్థాలతో నిండిపోయి కంపు కొడుతున్న నాళాలు
■ సిల్ట్ తొలగించకపోతే ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ముట్టడి
■ బొడ్డు రజిత రవీందర్, 12వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 20 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రభుత్వం మారింది సమస్యలు మొదలైనవి అని తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు రామగుండం నగరపాలక సంస్థ 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్. స్థానిక డివిజన్ పరిధిలోని నాళాలు వ్యర్థాలతో నిండిపోయి కంపు కొడుతున్న సమస్యను గత నాలుగు నెలలుగా మున్సిపల్ కమిషనరుకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రానున్నది వర్షాకాలం దృష్ట్యా వీలైనంత త్వరగా నాళాలు శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. సిల్ట్ తొలగించని యెడల ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# విద్యార్థుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించండి!!

■ ప్రమాదాల నివారణకు మార్గం సుగమం చేయండి
■ కందుల సంధ్యారాణి, బిజెపి నాయకురాలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 20 (వార్తాప్రభ ప్రతినిధి)** విద్యార్థుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించండి అని కోరుతూ రామగుండం మున్సిపల్ కమిషనరుకు విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి. మెడికల్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల, సరస్వతి శిశు మందిర్ పాఠశాల, యూనివర్సిటీ పీజీ కళాశాల, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నటువంటి నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద రాజీవ్ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం త్వరితగతన చేపట్టి ప్రమాదాల నివారణకు మార్గం సుగమం చేయాలని బిజెపి శ్రేణులతో కలిసి తన డిమాండ్ లేఖ ద్వారా తెలియజేశారు నాయకురాలు సంధ్యారాణి.

# జూ.ఎన్టీఆర్ జన్మదినం ఫ్యాన్స్ సేవా కార్యక్రమాలు!!

## నిరుపేదలకు అన్నదానం, పండ్లు పంపిణీ



**పెద్దపల్లి /గోదావరిఖని: మే 20 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలుగు సినిమా నటులు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా పెద్దపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరి సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నిరుపేదలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. సినీ నటుడి జన్మదిన వేడుకలలో ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు ఇలియాస్ బేగ్ , బుర్ర నరేష్, రాజు, సతీష్, రాజేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదలను వడ్డించిన ఎమ్మెల్యే

**శేరిలింగంపల్లి,మే 20 (వార్తాప్రభ):**ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానం 6వ (షష్టమ) వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి,భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్,చిన్నోళ్ల శ్రీనివాస్, నాగభూషణం,జగదీష్,కటిక రవి, సత్యనారాయణ, యాదగిరి గౌడ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న చెరుకు బండ్లు.. వెదజల్లుతున్న కాలుష్యం!!

■ కిరోసిన్ పొగతో, విపరీతమైన శబ్దంతో రోడ్లపై పరుగులు ■ ఎక్కడపడితే అక్కడ పడవేస్తున్న గుజ్జు పిప్పి, గ్లాసులు ■ నాలుగు టైర్ల వాహనానికి నెంబర్ అవసరం లేదా
■ ఆర్టిఏ భాషలో ఇది వాహనమా?



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 20 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో రోజురోజుకు చెరుకు బండ్లు పెరుగుతున్నవి పొగ కాలుష్యం వెదజల్లుతున్నవి. కిరోసిన్ పోసి వాహనాన్ని నడుపుకుంటూ వివిధ ప్రాంతాలకు వెళుతూ వ్యాపారం కొనసాగిస్తున్నారు. అయితే ఎక్కడపడితే అక్కడ పడవేస్తున్న గుజ్జు పిప్పి, గ్లాసులు వలన కాలుష్యం విపరీతంగా పెరుగుతున్నది అని పలువురు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. స్టీరింగ్ కలిగిన నాలుగు టైర్ల వాహనానికి నెంబర్ అవసరం లేదా? ఆర్టిఏ భాషలో ఇది వాహనమా? యాక్సిడెంట్ జరిగితే వాహనం ఎలా గుర్తుపడతారు? చిన్న చిన్న టూ వీలర్ వాహనాలకు సైతం రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ రిజిస్ట్రేషన్ నెంబర్ ఇష్యూ చేస్తుంది మరి నాలుగు టైర్ల వాహనానికి ఎందుకు ఇష్యూ చేయడం లేదు అనేది పలువురి ప్రశ్న. చెరుకు బండ్ల వ్యాపారులకు షరతులు వర్తించే విధంగా వాహనాలపై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని పలువురి డిమాండ్. కిరోసిన్ పొగతో, విపరీతమైన శబ్దంతో రోడ్లపై పరుగులు పెడుతున్న చెరుకుబండ్లపై చర్యలు అవసరం అనే డిమాండ్ వినిపిస్తున్నది.

# "ఘనంగా ఇటికాల చిరంజీవి జన్మదిన వేడుకలు."



**అడ్డగూడూర్ : మే 20( వార్త ప్రభ)** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ టపాసులు కాలుస్తూ కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటికాల కృష్ణ, ఇటికాల యాదగిరి, ఇటికాల గంగులు, బల్లిక వెంకన్న, ఇటికాల సుధాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు, ఇటికాల లింగయ్య, మిరియాల అంజయ్య , యాదయ్య, రాజు, కదారి లింగయ్య, ఇటికాల మొగిలయ్య, ఇటికాల సంజీవ, గొలుసుల శేఖర్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "నిత్యం కార్మికులతోనే ఉంటా కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు"

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...




**కుత్బుల్లాపూర్ మే 20 (వార్తాప్రభ)** : బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "రెడీ మిక్స్"లారీ ఓనర్స్ నవీన్ రెడ్డి, భరత్, దగ్గర కైఫ్ ఆన్సరీ, ఇన్ఫాన్ ఆన్సరీ అనే ఇద్దరు డ్రైవర్స్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. అయితే డ్రైవర్స్ కైఫ్ ఆన్సరీ, ఇన్ఫాన్ ఆన్సరీ, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్స్ ఇద్దరు డ్యూటీ మానేసారు. ఇదిలా ఉండగా రెడీమిక్స్ ఓనర్స్ నవీన్ రెడ్డి, భరత్, డ్రైవర్స్ ఇద్దరికీ వేత్తనం 70/- వేల రూపాయలు ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్స్ ని బెదిరించి పంపించేవాడు వాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారోనని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఎండి కైఫ్ ఆన్సరీ, ఇన్ఫాన్ ఆన్సరీ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్స్ నవీన్ రెడ్డి, భరత్, దగ్గరికి వెళ్లి డ్రైవర్స్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్స్ ఒక్కొక్కరికి 35000/ -రూపాయలు రాగా ఇద్దరికి కలిపి మొత్తం 70/-వేల రూపాయలు ఇప్పించారు. డ్రైవర్స్ యండి. కైఫ్ ఆన్సరీ, ఇన్ఫన్ ఆన్సరి, మాట్లాడుతూ తమకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

## పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ మే 20(వార్తా ప్రభ)**మండలం లోని కంటాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మహిళ కార్యకర్త డోనుక కొమురమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకొని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సోమవారం చనిపోయిన వ్యక్తి కుమారుడు అయినా డోనుక కొమురయ్య ని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటానని, అదేవిధంగా బాధిత కుటుంబానికి ఎల్లవేళలా వారికి అండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్,, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పెద్దగాని సోమన్న, కిషన్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మోకాటి వెంకన్న, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో కూచిపూడి డాన్స్ వర్క్ షాప్.



## ఆసక్తి గలవారు పాల్గొనవచ్చు

**శేరిలింగంపల్లి,మే 20 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో సోమవారం నుండి ప్రముఖ నాట్య గురు, శంకరాభరణం ఫేమ్,కళారత్న, సంగీత నాటక అకాడమీ అవార్డీ మంజు భార్గవి ఎత్నిక్ హాల్ లో పదిహేను రోజులు పాటు కూచిపూడి డాన్స్ వర్కుషావ్ నిర్వహిస్తున్నారు.ఏడూ సంవత్సరాల నుండి ఎవరైనా ఆసక్తి గల వారు డాన్స్ వర్కుషాప్ లో పాల్గొనవచ్చు అని తెలిపారు.నాట్య గురువులు రమణి సిద్ధి మరియు శ్రీ మృత్యుంజయ శర్మ సహకరిస్తున్నారు.ఆసక్తి గల వారు రమణి సిద్ధి 9948078459 నెంబర్ కాల్ చేసి వివరాలను తెలుసుకోగలరు.

# 24నుండి పది సప్లిమెంటరీ పరీక్షలు.

**కాకినాడ : మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ ప్రకటనలో తెలిపారు. సుమారు 7915 మంది విద్యార్థులు పరీక్ష వ్రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.ఉదయం 9.30 నిముషాలు నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. ఇందుకు 29 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.



# శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన, అన్నదాన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ మే 20 (వార్తాప్రభ)** : శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా విశ్వకర్మ కాలనీ, సూరారం గ్రామం లో ఆదివారం పూజ, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాలనీ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస రెడ్డి, సెక్రటరీ సదానందం, పోచమ్మ గుడి చైర్మన్ జీవన్ రెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షులు సింహాద్రి కనకా చారి, ఆలూరి శేషా చారి, వై.వి. సుబ్బయ్యా చారి ని ఆహ్వానించారు. విరాట్ విశ్వబ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు పోలిగారం కృష్ణమా చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కమ్మరి. లక్ష్మణా చారి, వైస్ ప్రెసిడెంట్ పి.శివా చారి, ప్రధాన కార్యదర్శి ఎం.కిరణ్ కుమారా చారి, కోశాధికారి ఏ.నాగేశ్వర చారి, సలహాదారులు పురుషోత్తమా చారి, రామా చారి, పెంటాచారి, భాస్కరచారి, కార్యదర్శి జి.సోమా చారి, ఎం.కిషోర్ చారి కార్యనిర్వాహక సభ్యులు ఆర్.కే.దత్తు చారి, మోహన్ చారి, సుబ్రహ్మణ్యం చారి, శ్రీనివాసచారి, శ్రీధర్ చారి,వీరేష్ చారి, సందీప్ చారి, ప్రదీప్ చారి, సునీల్ చారి, వెంకట లక్ష్మణ్ చారి, వెంకటేష్ చారి, శేఖర్ చారి, శ్రీశైలం చారి, చంద్రకాంత్ చారి, బ్రహ్మాచారి, రాచర్ల. వీరబ్రహ్మ చారి (లక్ష్మి నగర్) కుల బంధువులు, కాలనీ వాసులు అందరూ పాల్గొని ఆరాధన కార్యక్రమం ను విజయవంతం చేశారు.

# చెవు వినికిడి ఉచిత పరీక్షల మెడికల్ క్యాంపు ప్రారంభం



**కుత్బుల్లాపూర్ మే 20 (వార్తాప్రభ)** : సూరారం కాలనీ మైత్రి నగర్ కమిటీ హాల్ నందు ఆశ్రయ్ ఆకృతి ఆస్పత్రి వారి సౌజన్యంతో వినికిడి లోపం ఉన్నవారికి ఉచితంగా చెవు పరీక్షలు చేయుటకు హెల్త్ క్యాంపును సోమవారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ...సూరారం కాలనీ, రాజీవ్ గృహ కల్ప, మైత్రి నగర్ ప్రాంత లో వినికిడి లోపం గల వారికి ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా వినికిడి మిషన్ లను అందించిన ఆశ్రయ్ ఆకృతి ఆస్పత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రయ్ఆకృతి ప్రాజెక్టు కోఆర్డినేటర్, మైత్రి నగర్ అధ్యక్షులు అశోక్, రాజీవ్ గృహ కల్ప అధ్యక్షులు శివగౌడ్, కృష్ణ, వెంకట్ రెడ్డి, డాక్టర్లు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# సి ఎస్ ఆర్ నిధుల కొరకు రాంకీ సంస్థ యాజమాన్యంతో చర్చలు.

## -పాల్గొన్న మేయర్, మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ మేయర్



**జవహర్ నగర్,మే,20:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ సి ఎస్ ఆర్ నిధుల కొరకై సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని రాంకీ సంస్థ యాజమాన్యంతో చర్చించడం జరిగింది. దీనికి యాజమాన్యం సానుకూలంగా స్పందించి జవహర్ నగర్ అభివృద్ధి కొరకై ఎప్పుడు కట్టుబడి ఉ ంటామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో జవహర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, మేయర్ శాంతి కోటేష్ గౌడ్,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు మేక లలిత యాదవ్, కుతాడి సాయి, గొడుగు వేణు, బల్లిరోజ శ్రీనివాస్, నాగరాణి వెంకటేష్, బింగి లావణ్య సతీష్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, శారద మనోహర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాలకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మే 20 (వార్తాప్రభ)**:వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పాలకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ గా బిజెపి శేరిలింగంపల్లి నాయకుడు కసిరెడ్డి భాస్కరరెడ్డిని రాష్ట్రపార్టీ నియమించింది. ఈనెల 27న ఈ ఉపఎన్నిక జరుగనుంది.గతంలో వరంగల్ ఉప ఎన్నిక,మహబూబ్ నగర్ ఉప ఎన్నిక, రాజరాజేశ్వరీనగర్-బెంగలూరు,నారాయణపేట, వికారాబాద్ ఎన్నికల్లో కూడా పని చేసిన కసిరెడ్డి భాస్కరరెడ్డిని తిరిగి ఎం.ఎల్.సీ. ఎన్నికలో ఇంచార్జిగా నియమించడాన్ని శేరిలింగంపల్లి బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

# ఎడిటోరియల్

## అక్కడ భారీగా క్రాస్ ఓటింగ్.. ఎవరి కొంప మునిగేనో!

ఆంధ్రప్రదేశ్ లో మే 13న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ముగిశాయి. ఓటర్లు తమ ఓట్లను ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. జూన్ 4న ఫలితాలు వెలువడే వరకు గెలిచేవారెవరో ఉత్కంఠ తప్పేలా లేదు. కాగా అసెంబ్లీకి, పార్లమెంటుకు ఒకేసారి ఎన్నికలు జరగడంతో క్రాస్ ఓటింగ్ భయం అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తోందని చెబుతున్నారు.ముఖ్యంగా 'తూర్పు'గాలి ఏ పార్టీ వైపు వేస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందనే నానుడి ఉంది. ఉభయ గోదావరి జిల్లాల్లో మొత్తం 34 అసెంబ్లీ స్థానాలు, ఐదు పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారీ ఎత్తున క్రాస్ ఓటింగ్ జరిగిందని తెలుస్తోంది. ముఖ్యంగా కూటమి పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీలను క్రాస్ ఓటింగ్ భయం వెంటాడుతోందని చెబుతున్నారు.కాకినాడ ఎంపీ స్థానంలో జనసేన, రాజమండ్రి, నరసాపురం ఎంపీ స్థానాల్లో బీజేపీ పోటీ చేశాయి. అమలాపురం, ఏలూరు ఎంపీ స్థానాల్లో టీడీపీ పోటీకి దిగింది. ఈ ఐదు ఎంపీ స్థానాల బరిలో మూడు పార్టీలు.. టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో ఉన్నారు. దీంతో భారీ ఎత్తున క్రాస్ ఓటింగ్ జరిగిందని అంటున్నారు.ఓటర్లు ముఖ్యంగా అసెంబ్లీకి వచ్చేటప్పటికి ఒక పార్టీకి వేసి, పార్లమెంటుకు వచ్చేసరికి ఇంకో పార్టీకి ఓటేశారని పెద్ద ఎత్తున టాక్ నడుస్తోంది. వైసీపీ వ్యూహాత్మకంగా నరసాపురం, రాజమండ్రి ఎంపీ స్థానాలను ఒకే కులానికి కట్టబెట్టింది. దీంతో ఆ కులానికి చెందినవారు పార్లమెంటుకు తమ అభ్యర్థులకు ఓట్లేశారని.. అసెంబ్లీకి మాత్రం కూటమి అభ్యర్థులకు ఓట్లేశారని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది.ఎన్నికలు ముగియడంతో పలు సర్వే సంస్థలు పోస్ట్ పోలింగ్ సర్వేలను నిర్వహిస్తున్నాయి. ఇందులో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయినట్టు సమాచారం. ముఖ్యంగా క్రాస్ ఓటింగ్ ఆయా పార్టీలను భారీ ఎత్తున దెబ్బ వేస్తుందని తెలుస్తోంది. ముఖ్యంగా కూటమి పార్టీలకు క్రాస్ ఓటింగ్ ప్రమాదం ఎక్కువ ఉందని ప్రచారం జరుగుతోంది. కూటమి తరఫున పార్లమెంటుకు పోటీ చేసేవారికి ఇబ్బందులు తప్పవనే టాక్ నడుస్తోంది. అసెంబ్లీకి వచ్చేసరికి కూటమి అభ్యర్థులకు అంతగా ఇబ్బందులు లేవని చెబుతున్నారు.ఎన్నికలు ముగియడంతో ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం భీమవరం కేంద్రంగా భారీ ఎత్తున బెట్టింగులు నడుస్తున్నాయి. వందల కోట్ల రూపాయల్లో బెట్టింగులు సాగుతున్నాయని చెబుతున్నారు. ఈ బెట్టింగుల్లోనూ క్రాస్ ఓటింగ్ పైన పందేలు కాస్తున్నారట. అసెంబ్లీకి అత్యధిక స్థానాలు కూటమికి, పార్లమెంటు స్థానాలు వైసీపీకి అనేవిధంగా పందేలు సాగుతున్నట్టు సమాచారం.క్రాస్ ఓటింగ్ పెద్ద ఎత్తున జరిగితే ఆయా పార్టీలు అసెంబ్లీకో, పార్లమెంటుకో నష్టపోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఏదేమైనా ఎన్నికల ఫలితాలు వెల్లడి అయితే కానీ ఈ అంశంపై స్పష్టత రాదు.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీమతి వి జ్యోతిర్మయి

**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దుర్గా మల్లేశ్వర



స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సోమవారం హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి జస్టిస్ వి.జ్యోతిర్మయి కుటుంబసభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి ఆలయమునకు వచ్చారు. వీరికి ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ వారు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు.

## నిత్య సత్యాలు




పూవులు విరిస్తేనే
పరిమళం వెదజల్లును
నగవులు మెరిస్తేనే
సొగసులు ప్రకాశించును
రెక్కలు చాపితేనే
పక్షులు విహరించును
మొక్కలు నాటితేనే
పచ్చదనం వృద్ధియగును
పిల్లలు ఉంటేనే
పుడమి కళకళలాడును
పల్లెసీమలుంటేనే
నోటికి కూడు దొరుకును
నైతిక విలువలుంటేనే
మనిషి విలువ పెరుగును
స్ఫూర్తి నింపితేనే
కీర్తి వెంబడించును
నమస్కారం చేస్తేనే
సంస్కారం తెలియును
మానవత్వముంటేనే
దానవత్వమంతమగును
విజ్ఞానమునొందితేనే
అజ్ఞానం దూరమగును
ప్రయత్నాలు చేస్తేనే
ఫలితాలు చేరవగును

**-గద్వాల సోమన్న**
,9966414580

## 12మంది పేకాట రాయుళ్లు అరెస్టు - రూ. 55, 150లు నగదు స్వాధీనం



**కళ్యాణదుర్గం మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాల మేరకు కంబదూరు పోలీసులు పేకాట స్థావరంపై సోమవారం దాడులు నిర్వహించారు. కంబదూరు మండలం మద్రివాకులపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు ఎస్సై ఆంజనేయులుకు పక్కా సమాచారం అందింది. తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించి 12 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ. 55, 150లు నగదు, 7ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టుపల్లిలో వైభవంగా సీతారాముల కళ్యాణం

### గరుడ వాహనంపై ఊరేగింపుగా వెళ్లిన శ్రీరాముడు



**చేజర్ల మే 20 (వార్తాప్రభ)** మండలంలోని పుట్టుపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ పట్టాభిరామ ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. భక్తులు శ్రీరాములవారికి ప్రసాదాలు సమర్పించుకోవడం జరిగినది.ఆలయ పూజారి గుదిమెళ్ళ శ్రీహరి సీతారాముల వారికి అంగరంగ వైభవంగా అలంకరణ జరిపి వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు కనువిందు కలిగేలా పూజలు నిర్వహించడం జరిగినది. సోమవారం ఉదయాన్నే శ్రీరాముడిని గరుడ వాహనంపై గ్రామంలో ఊరేగించడం జరిగినది. భక్తులు శ్రీరామునికి కాయ కర్పూరం సమర్పించి శ్రీరామ ఆశీస్సులను పొందడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గరుడ వాహనంపై ఊరేగించి అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగినది.

## స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత ను పరిశీలించిన జిల్లాకలెక్టర్ ఎస్. ఢిల్లీరావు



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని ఏడు నియోజక వర్గాలకు చెందిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఢిల్లీ రావు సోమవారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నం లోని నోవా, నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం ల భద్రత పై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవీఎం లకు కేంద్ర, రాష్ట్ర, సివిల్ పోలీసులతో ప్రభుత్వం మూడు అంచెల భద్రత కల్పించిందన్నారు. స్ట్రాంగ్ రూములకు ఉన్న తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాల



పనితీరును పరిశీలించారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్ పోలీసు గార్డు, సివిల్ పోలీసు బందోబస్తులను పరిశీలించారు. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూంలు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని విధాల జాగ్రత్తలు తీసుకుంటూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు .

## అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలి- జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో ఈనెల 24వ తేదీ నుండి జరిగే ఎస్.ఎస్.సి. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా పదవ తరగతి(ఎస్.ఎస్.సి.) అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ఈ నెల 24వ తేదీ నుండి వచ్చే జూన్ నెల 3 వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు ఎస్ఎస్సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ పరీక్షలలో 395 పాఠశాలలకు చెందిన 6,046 విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. వీరి కోసం 24 పరీక్షలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, పరీక్షల నిర్వహణకు 24 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 24 మంది శాఖా పరమైన అధికారులను, 302 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు.అలాగే 2 ఫ్లయింగ్ ప్యాడులను, 11 స్టోరేజ్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రశ్నాపత్రాలు, రహస్య సామాగ్రిని భద్రపరిచిన స్టోరేజ్ పాయింట్ల వద్ద, వాటిని పరీక్షా కేంద్రాలకు తరలించేటపుడు, పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో ఫ్లయింగ్ స్క్వాడులు ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు ఎవరు గుమికూడకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ ను గట్టిగా అమలు చేయాలన్నారు.పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు సజావుగా పర్యవేక్షించేందుకు ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడ జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా గట్టిగా చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థుల జవాబు పత్రాలను వచ్చిన రోజే సకాలంలో ఉన్నతాధికారులకు బట్వాడా చేయడానికి తపాలా శాఖ సిద్ధంగా ఉండాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాలకు చుట్టుపక్కల విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కావాల్సినన్ని మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రశ్నాపత్రాల పంపిణీలోను, జవాబు పత్రాలు తపాలా కార్యాలయానికి చేరవేయడంలో కావలసినన్ని వాహనాలను రవాణా శాఖ సమకూర్చాలన్నారు. అలాగే రాష్ట్ర సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో వచ్చే జూన్ 1 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు నిర్వహించనున్న ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలు ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు కూడా సజావుగా చేయాలన్నారు ఈ గూగుల్ మీట్ లో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, డీఈవో తహేరా సుల్తానా, ఎస్బి ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, డిటిసి పురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ డేవిడ్ రాజు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడుటంగుటూరి ప్రకాశం పంతులు సేవలు మరువలేనివి!!!

**మచిలీపట్నం మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సోమవారం స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర కేసరి, తెలుగుజాతి గర్వించదగిన నేత, ఆంధ్ర రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి, స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 68వ వర్ధంతి సందర్భంగా కోనేరు సెంటర్ దగ్గరలోని వెంకటేశ్వర కాంప్లెక్స్ ఆవరణలో స్వర్గీయ ప్రకాశం పంతులు చిత్రపటానికి పలువురు



ప్రముఖులు పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి, ఆ మహనీయుని సేవలను స్మరించుకుని కొద్దిసేపు ప్రకాశం పంతులు ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి, స్వర్గీయ ప్రకాశం పంతులు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి అని కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూభారత స్వాతంత్ర్య సంగ్రామం సమయంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చూపిన ధైర్య సాహసాలు దేశం గర్వించ దగినవని అన్నారు.ఏకాగ్రతతో విద్యాభ్యాసాన్ని సాగించిన ప్రకాశం పంతులు 1907 వ సంవత్సరంలో లండన్ లో బారిష్టర్ కోర్సు పూర్తిచేసుకుని న్యాయవాదిగా అత్యున్నత స్థానాన్ని అధిరోహించి లక్షలాది రూపాయలు ధనార్జన చేశారని దీన్నంతటిని దేశ సేవ కోసం ఖర్చు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పి. వి. ఫణి కుమార్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, సుంకర నరసింహారావు, బొడ్డు నాగరాజు, గుమ్మడి విద్యాసాగర్,వెన్న ఫణి రాజ్, సూరిశెట్టి హరికృష్ణ, డి సుబ్బారావు, జుజ్జూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ కట్టడంతో పొంచి ఉన్నప్రమాదం

**రెడ్డిగూడెం మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండల పరిధిలోని విజయవాడ – విస్సన్నపేట ఆర్ అండ్ బీ రహదారి అన్నేరావుపేట స్టేజీ వద్ద అక్రమంగా నిర్మిస్తున్న కట్టడం వల్ల వాహనాలు రాకపోకల సమయంలో అనుకోని రీతిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ కట్టడం యొక్క మెట్లు ఆర్ అండ్ బీ రహదారికి ఆనుకుని ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలకు దారి ఇచ్చేందుకు రోడ్డు అంచులకు దిగినా, రాత్రి వేళల్లో రోడ్డు అంచులను తాకినా ఖచ్చితంగా ఘోర ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

**భవిష్యత్తు తగాదాలకు కేంద్ర బిందువు ఈ కట్టడం**

భవిష్యత్తులో ఈ కట్టడం వల్ల ఖచ్చితంగా శాంతి భద్రతల సమస్యలు వస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఎందుకంటే రాబోయే రోజుల్లో రోడ్డు విస్తరణ పనులు చేపడితే ఈ అక్రమ కట్టడాన్ని ఖచ్చితంగా కూల్చవలసి ఉంటుంది. అప్పుడు కొన్ని సున్నితమైన సమస్యలు ఎదురై లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అంతే కాకుండా ఈ అక్రమ కట్టడం ప్రక్కనే తారు రోడ్డుకు ఆనుకుని ఫిల్లర్ వేసి ఒక జాతీయ నాయకుడి విగ్రహం ఏర్పాటు చేయాలని మండలానికి చెందిన ఓ కుల సంఘం ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో అక్రమ కట్టడాలు నిర్మించి సమస్యాత్మక మండలంగా మార్చే ప్రయత్నాలు జరపడం తప్పుడు చర్య అని పలువురు విమర్శిస్తున్నారు. కనుక అధికారులు స్పందించి ఆర్ అండ్ బీ రహదారి పక్కన ఇబ్బంది కరంగా ఉన్న అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## స్ట్రాంగ్ రూమ్స్ ఏరియా నుండి రెండు కిలోమీటర్ల మేర రెడ్ జోన్ అమలు



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి మే 13.2024వ తేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికల ఈ.వి.ఎం.బాక్స్ లను భద్రపరుచుటకు ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిది, జూపూడి గ్రామంలోని నిమ్రా మరియు నోవా కళాశాలల నందు స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఏరియా నుండి రెండు కిలోమీటర్ల మేర రెడ్ జోన్ (నో ఫ్లయింగ్ జోన్) గా ప్రకటించడం జరిగిందని నగర పోలీసు కమిషనర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.కావున ఆ పరిసర ప్రాంతంలో డ్రోన్స్ గాని, బెలూన్స్ గాని ఎగరవేయుట నిషేధించడమైనది. దీనిని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఐ.పి.ఎస్. తెలియజేశారు.

## ఇసుక అక్రమ తవ్వకాలను కట్టడి చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా



**బాపట్ల మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : బాపట్ల జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అధికారులు పూర్తిస్థాయిలో కట్టడి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. కృష్ణానది, గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాల వద్ద ఇసుక లభ్యమయ్యే ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి సోమవారం విస్తృతంగా పర్యటించారు. రేపల్లె నియోజకవర్గంలోని కొల్లూరు మండలం జువ్వలపాలెం, గాజులలంక, పెద్దలంక ఇసుక రేవులను, రేపల్లె మండలంలోని పెనుమూడి వద్ద ఇసుక లభ్యమయ్యే ప్రాంతాలను పరిశీలించారు. తదుపరి అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం అనమనమూరు గ్రామం గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతం ఇసుక రేవును పరిశీలించారు. గుండ్లకమ్మ నదిలో పూడికతీత తొలగింపు పనులు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. కృష్ణానది, గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాలలో ఇసుక అక్రమ తవ్వకాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా స్పష్టం చేశారు. ఇసుక లభ్యమయ్యే రేవుల వద్ద ఇసుక తవ్వడానికి అక్రమంగా రవాణా చేయడానికి వాహనాలు తిరిగితే తక్షణమే సీజ్ చేయాలని హెచ్చరించారు. ఇసుక లభ్యమయ్యే నది పరివాహక ప్రాంతాలలో అనధికారిక తవ్వకాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో కట్టడి చేయాలన్నారు. ఇసుక లభ్యమయ్యే రేవుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వీఆర్వోలు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.బాపట్ల జిల్లా పరిధిలోని అధికారిక, అనధికారిక ఇసుక రేవులపై నిఘా ఉంచాలన్నారు. ఇసుక రేవులోకి ఏటువంటి వాహనం ప్రవేశించరాదన్నారు. ఇసుక రేవుల వద్దకు ఎలాంటి వాహనం వచ్చినా తక్షణమే సీజ్ చేయాలని రెవెన్యూ, పోలీసు అధికారులకు ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమరవాణా జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో పికెట్స్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పోలీస్, సెబ్ అధికారులు సంయుక్తంగా విధులు నిర్వహిస్తూ ఇసుక అక్రమ రవాణాలను కట్టడి చేయాలన్నారు. గతంలో ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడిన వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. ఆయన వెంట అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, మైన్స్ ఏడి రాజేష్, రేపల్లె ఆర్డీవో హేలా షారోన్, చీరాల ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి, డిఎస్పీ టి.మురళీకృష్ణ, రెవెన్యూ, పోలీస్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# సెక్టార్ ఆఫీసర్స్ కు తెలంగాణ మాదిరిగా గౌరవ వేతనం చెల్లించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమీషనర్ ముఖేష్ కుమార్ మీనాకు ఎంఈఓ - 1 అసోసియేషన్ లేఖ



**విజయవాడ,మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల్లో సెక్టార్ ఆఫీసర్స్ గా విధులు నిర్వహించిన ఎంఈఓ లకు, ఇతర శాఖల అధికారులకు తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన మాదిరిగా ఒక నెల జీతం గౌరవ వేతనంగా చెల్లించాలని మండల విద్యాశాఖ అధికారుల సంఘం -1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం కోరారు. ఈ మేరకు ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమీషనర్ ముఖేష్ కుమార్ మీనాకు ఆదివారం లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేశారు.2024 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ ఎన్నికల విధులు నిమిత్తం గత ఏడాది నవంబర్ నెల నుండి 2024 మే నెల 14వ తేదీ వరకు దాదాపు ఆరు నెలల కాలం సెక్టార్ ఆఫీసర్స్ గా ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల ప్రకారం ఎన్నికల విధులను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల విధుల గౌరవ వేతనం కు సంబంధించి ఇటీవల మన పొరుగు రాష్ట్రం తెలంగాణ లో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో సెక్టార్ ఆఫీసర్లుగా విధులు నిర్వహించిన వారికి ఒక నెల జీతం గౌరవ వేతనంగా చెల్లించారన్నారు. కావున మన రాష్ట్రంలో కూడా మన ప్రక్క రాష్ట్రం మాదిరిగా సెక్టార్ ఆఫీసర్స్ గా విధులు నిర్వహించిన ఎంఈఓ లు, ఇతర శాఖల అధికారులకు ఒక నెల జీతం గౌరవ వేతనంగా చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ కు లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు ఎంఈఓ 1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం తెలిపారు.

# ప్రజాక్షేమమే ధ్యేయంగా.. స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ ఉంటేనే హోర్డింగ్లకు అనుమతులు

- సర్టిఫికెట్ లేని ఏజెన్సీలలు పది రోజులో స్ట్రక్చర్ల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ సమర్పించాలని ఆదేశాలు
- స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ లేకుండా హోర్డింగ్ లు పెట్టినచో ఖఠినమైన చర్యలు
- బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే కాదు ఇళ్లపై ఉన్న కూడా స్ట్రక్చరల్స్ స్టెబిలిటీ సర్టిఫికెట్ ఖచ్చితంగా తీసుకోవాల్సిందే
- నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్





**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాక్షేమమే ధ్యేయంగా, హోర్డింగ్ల వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోగల నూతన భవనం లో ఉన్న మీటింగ్ హాల్ లో ఏజెన్సీ ఏజెన్సీ ప్రతినిధులు మరియు ప్లానింగ్ సెక్రటరీల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, ప్రజల యోగక్షేమాల కొరకు నాణ్యతపూర్వమైన, ఈదురు గాలుల వచ్చినా, పడిపోని దృఢమైన హోర్డింగ్లే నగరంలో ఉండాలని. హోర్డింగ్ల నాణ్యతను ధ్రువీకరించి స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ను ఖచ్చితంగా ప్రతి ఏజెన్సీ హోర్డింగ్ పెట్టేముందు తీసుకోవాలని అన్నారు. అనుమతి ఉన్న ప్రతి ఏజెన్సీ హోర్డింగ్ చిన్నదైనా, పెద్దదైన బహిరంగ ప్రదేశాల్లోనైనా, ఇళ్లపైనైనా, ప్రకటనలు ఉన్నవైనా,ఖాళీ ఫ్రేమ్ లతో ఉన్న ఖచ్చితంగా స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ తీసుకోవాలని తెలిపారు. ఈ సర్టిఫికెట్ లేకుండా ఏ హోల్డింగ్ పెట్టినా, అనుమతి ఉన్న ఏజెన్సీస్ కైనా, వారు హోర్డిడింగ్ లు పెట్టడానికి ఎటువంటి ఆస్కారం ఉండదని సమావేశంలో వచ్చిన ప్రకటనల ఏజెన్సీల ప్రతినిధులకు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ప్రతి హోర్డింగ్ కు ఖచ్చితంగా స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ తీసుకోవాలని ప్రతి ఒక్క అనుమతి ఉన్న ఏజెన్సీలకు నోటీసు పంపమని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్లానింగ్ సెక్రటరీలకు ఆదేశాలు ఇచ్చారు. అనుమతి లేని హోర్డింగ్లు ఎక్కడ ఉండరాదని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఎక్కడైనా హోల్డింగ్ లు పెట్టినచో వారిపై డీఫేస్మెంట్ ఆఫ్ పబ్లిక్ ప్రాపర్టీస్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవడానికి కూడా వెనకడబోమని అన్నారు. వ్యాపార సంస్థల భవనం పై ఉన్న వారి హోర్డింగ్ లకు, ఇళ్లపై ఉన్న హోల్డింగ్లకు కూడా స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ ఖచ్చితం గా ఉండాలని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఈ సమావేశంలో ప్రకటనల ఏజెన్సీ, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ సిటీ ప్లానర్ 3 జూబిన్ చీరన్ రాయ్, డిప్యూటీ సిటీ ప్లానర్ 1 చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్స్ జగదీష్, మోహన్ బాబు, బి వో లు, ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 56 మంది వ్యక్తులకు జైలు, జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం 6వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 56 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత రైల్వే కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.శర్మ , 28 వ్యక్తులకు ఒక్కొక్కరికి మూడు రోజులపాటు జైలు శిక్ష, మిగిలిన 28 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ తెలియజేశారు.

# స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ ప్రదేశం మరియు పరిసర ప్రాంతాలలో పటిష్టమైన భద్రత





**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం మరియు గన్నవరం అసెంబ్లీ నియోజిక వర్గానికి సంబంధించి ఎన్.టి.ఆర్.జిల్లాలో మే జూన్ 13 -2024వ తేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికల నిమిత్తం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సుమారు 6000 మంది లా %ఢ% ఆర్డర్, ఏ.ఆర్., 10 ప్లటూన్ల ఏ.పి.ఎస్.పి.,13 కంపెనీల పారామిలటరీ బలగాలతో మరియు 1300 మంది ఎన్.ఎస్.ఎస్./ఎన్.సి.సి.వాలంటీర్లతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసి చిన్న చిన్న సంఘటనలు మినహా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో బందోబస్త్ నిర్వహించడం జరిగింది.పోలింగ్ అనంతరం ఈ.వి.ఎం.బాక్స్ లను బద్రపరుచుటకు ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిది, జూపూడి గ్రామం లోని నిమ్రా మరియు నోవా కళాశాలల యందు 29 స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది.స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర బలగాలు, ఆర్మడ్ రిజర్వు మరియు సివిల్ పోలీస్ లతో మూడంచెల విధానంతో నలువైపులా ఇద్దరు డిప్యూటి పోలీస్ కమిషనర్లు, రెండు కంపెనీల సి.ఆర్.పి.ఎఫ్., మొత్తం 400 మందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మొత్తం 100కు పైగా అధునాతన ఫేస్ రేకగ్నైజేషణ్ సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. బాడీ వార్న్ కెమెరాలను నిఘా సిబ్బందికి ఇవ్వడం జరిగింది. స్ట్రాంగ్ రూమ్ ల వద్దకు జిల్లా ఎలక్షన్ అధికారి/ జిల్లా కలెక్టర్ జారి చేసిన వ్యక్తులకు, కంటెస్టింగ్ అభ్యర్ధులకు మరియు ఏజెంట్లకు మాత్రమే అనుమతి వుందని సి పి అన్నారు.స్ట్రాంగ్ రూమ్ లను విజిట్ చేయడానికి వచ్చిన వ్యక్తుల యొక్క ఎంట్రీ మరియు ఎగ్జిట్ వివరాలు లాగ్ బుక్ రిజిస్టర్ నందు నోట్ చేసుకోవటం జరుగుతుంది . వారిని వీడియోగ్రఫీ ద్వారా మాత్రమే లోపాలకి అనుమతిస్తారు. అందరూ వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలలో వెహికల్స్ పార్క్ చేసి లాగ్ బుక్స్ లో సంతకాలు చేసి లోపలకి రావలని,అన్ని స్ట్రాంగ్ రూమ్స్ లను అనుసంధానం చేస్తూ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.స్ట్రాంగ్ రూమ్ లను విజిట్ చేయడానికి వెళ్ళు వారిని బి డి టీమ్ ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి పంపడం జరుగుతుందిని సి పి వివరించారు. నిరంతరం వివిధ సీనియర్ పోలీస్ అధికారులు స్ట్రాంగ్ రూమ్ లను ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందిని అప్రమత్తం చేసే విధంగా సూచించడం జరిగిందన్నారు. ఎన్నికలు ముగిసిన అనంతరం జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని అన్ని డివిజన్ల ఏరియాలలో పికేట్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

స్టాంగ్ రూమ్స్ వద్ద చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రిస్తూ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.స్ట్రాంగ్ రూమ్స్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో బాగంగా ఫైర్ ఇంజన్ల లతో పాటు fire extinguishersలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కమ్యూనికేషన్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా స్టాటిక్ వి.హెచ్.ఎఫ్.సెట్ లు మరియు మ్యాన్ ప్యాక్ లతో కూడిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు వ్యక్తులను గుర్తించేందుకు అవసరమైన వెలుతురు కోసం జనరెటర్లతో కూడిన 450 ఫ్లడ్ లైట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.ప్రతి రోజూ ఆయా పోలీస్ స్టేషన్ల పరిదిలో ఒకొక్క ప్రాంతం ఎంచుకుని సదరు డివిజన్ ఏ.సి.పి. ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్, ఏ.ఆర్., ఏ.పి.ఎస్.పి., పారామిలటరీ బలగాలతో ఫ్లాగ్ మార్చ్/రూట్ మార్చ్ లను నిర్వహించి ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మేమున్నామని భరోసా ఇస్తూ వారికి అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిదిలో సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం ది.ఏప్రిల్ 1-2024 వ తేది నుండి జూన్ ది. 3-2024 వ తేది వరకు యు/ఎస్ 144(2) Cr. P. C క్రింద ది. 05.05.2024 వ తేది నుండి ది. 23జూన్ .2024 వ తేది వరకు నిషేధాజ్ఞలు ఉన్నాయన్నారు. నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన మరియు ధర్నా కార్యక్రమాలను పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదు. 4 గురు మించి గుమిగూడరాదనిఎవరూ సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకాలు కలిగించరాదని హెచ్చరించారు. నలుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం బహిరంగ ప్రదేశాలలో గుమిగూడరాదని

ర్రలు,రాళ్ళు మరియు ఇతర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదనిపెట్రోల్ బంక్ లలో లూజు పెట్రోలు డీజిల్ అమ్మరాదు.మందుగుండు సామాన్లు కాల్చరాదు. మండే వస్తువులను వెంట తీసుకుని వెళ్ళరాదు.ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అల్లర్లు సృష్టించి గొడవలు చేయరాదని సూచించారు.ప్రజలు ఎక్కడో ఏదో జరిగిందని వచ్చిన అపోహాలను పరిగణలోనికి తీసుకుని ఎటువంటి అల్లర్లకు, పాల్పడవద్దని హెచ్చరించడం జరిగింది. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడను. రౌడీ షీట్స్ ఓపెన్ చేయబడతాయని,ఎన్నికల నియమావళి ని అతిక్రమించి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ చేసిన 109 మందిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి వద్ద బైండోవర్ చేయడం జరుగుతోంది. 10 మందిపై పి.డి.యాక్ట్ ప్రపోసల్స్, 07 మందిని నగర బహిష్కరణ చేయడానికి ప్రపోసల్స్ ఉన్నాయన్నారు. స్ట్రాంగ్ రూమ్స్ కి 2 కిలో మీటర్ల చుట్టూ "రెడ్ జోన్ గా" ప్రకటించడం జరిగింది. ఈ ప్రాంతంలో డ్రోన్స్ ఉపయోగించరాదన్నారున్యూస్ వెరిఫై చేయకుండా సోషల్ మీడియాలో న్యూస్ సర్క్యులేట్ చేయవద్దని పోలీస్ శాఖ మనవి.అదేవిధంగా పారదర్శక మరియు ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించేదుకు బందోబస్త్ ఏర్పాట్లను చేయడం జరుగుతోందన్నారు.

# పెట్రోల్ బంకుల్లో బాటిల్స్,డబ్బాలు, క్యానుల్లో పెట్రోలు అమ్మకాలు నిషేధం అమలు

## ఈ నిబంధనలు అతిక్రమణలకు పాల్పడితే ...లైసెన్సు రద్దు చేయాలి

**యేమినేని వెంకట రమణ**

**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 13 న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలు జూన్ 4 న వెలువడనున్న దరిమిలా రాజకీయ పార్టీల నాయకులు ఎవ్వరి ధీమాను వారు వ్యక్తం చేస్తున్నారు. ఐతే రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గ పరిధిలోని హింసాత్మక సంఘటన చోటు చేసుకుని పలువురు పోలీసు అధికారులపై వేటు పడ్డం మరికొందరు బదిలీ కావడంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పర్యవేక్షణ విషయంలో పోలీసులుఎన్నికల ఫలితాల ముందస్తు జాగ్రత్తలు చర్యలకు పాల్పడుతున్నారు. వాటిల్లో ప్రధానంగా చెప్పుకోదగిన అంశం పెట్రోల్ బంకుల్లో లూజ్ సేల్స్ నిషేధం..... అంటే బాటిల్స్,క్యానుల్లో, డబ్బాల్లో పెట్రోల్ పోయడం నిషేధం విధించారు. ఈ మేరకు నగర పోలీసులు తమ తమ పోలీసు స్టేషన్ల పరిధిలో పెట్రోల్ బంకులు యజమానులకు హెచ్చరిక నోటీసులు పంపడమే గాకుండా పెట్రోల్ పంపులు వద్ద నోటీసులు అంటించారు. పోలీసుల హెచ్చరికలు పెట్రోల్ బంకుల యజమానులు గతంలో ఎన్నోసార్లు తుంగలో తొక్కిన సందర్భాలు అనేకం. మొక్కుబడిగా నోటీసులు జారీ చేసినా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొన్న దాఖలాలు లేవనే చెప్పాలి. అసలు రాష్ట్రంలో నే కాదు దేశంలో నే లూజ్ పెట్రోల్ అమ్మకాలు నిషేధిస్తూ.. దేశ అత్యున్నత న్యాయస్థానం సుమారు 4 దశాబ్దాల క్రితం జరిగిన ఓ దుర్ఘటన తరువాత పెట్రోల్ లూజ్ సేల్స్ నిషేధం విధించింది. చిలకలూరిపేట లో రాష్ట్రంలో, దేశంలో ఎవ్వరూ ఊహించని సంఘటన చోటు చేసుకుంది. బస్సులో ప్రయాణిస్తున్న వారిని దోచుకొందామని యత్నించిన దుండగులు ప్రయాణికులను బెదిరించడానికి బస్సు లో పెట్రోలు చల్లారు.ఆ విషయం గ్రహించని ఓ ప్రయాణికుడు అదేసమయంలో సిగరెట్ తాగడానికి అగ్గిపుల్ల వెలిగించగా క్షణాల్లోనే బస్సులో మంటలు చెలరేగాయి.ఆ దుర్ఘటన లో 22 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. ఆ సంఘటన లో నిందితులకు కూడా గాయాలయ్యాయి ఆ గాయపడ్డారు వారి ఎక్కడెక్కడ చికిత్స పొందారో ఆరా తీసిన పోలీసులు వారిని అరెస్టు చేశారు. యావత్తు భారతదేశం మానవజాతికి అదొక పీడకలగా మారింది. ఆ సంఘటన అనంతరం భారత అత్యున్నత న్యాయస్థానం దేశంలో పెట్రోల్ బంకుల్లో లూజ్ సేల్స్ నిషేధించింది. అప్పటినుంచి ఆ నిబంధనలు అమల్లోకి వచ్చింది. ఐతే వ్యవసాయ కోసం వాటర్ ఇంజనులు,మినీ జనరేటర్లు, చివరకు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో దోమలు నివారణకు చర్యల్లో భాగంగా ఫాగింగ్ యంత్రం స్టార్ట్ చేయాలన్నా లూజ్ పెట్రోల్ అవసరమైన దృష్ట్యా నిబంధనలు అనధికారికంగా కాస్త సడలింపు జరిగింది. ఐతే కుళ్ళు రాజకీయ పార్టీల నాయకులు తల్లిని,తోబుట్టువులను,భర్తను, భార్యను, సొంత మామ ని,కన్న తల్లిదండ్రులను కూడా పక్కన పెట్టేసే నేటి ఆధునిక కాలంలో హింసాత్మక సంఘటనలు.హత్యా రాజకీయాలను, నియంత్రణ సాధ్యం



కాకపోయినా. ప్రజల్లో కాస్తంత మనోధైర్యం కోసమైనా లూజ్ పెట్రోలు అమ్మకాలు నిషేధం తెరపైకి తెచ్చారని చెప్పక తప్పదు. పోలీసులు చేపట్టిన ఇలాంటి చర్యలు అన్ని పెట్రోల్ బంకుల నిర్వాహకులు స్వచ్ఛందంగా సహకారాన్ని అందించాలి. అలా కాని పక్షంలో లూజ్ సేల్స్ కి పాల్పడిన వారి లైసెన్సు రద్దు చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు. ది కృష్ణా డిస్ట్రిక్ లారీ ఓనర్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ స్టార్స్ లిమిటెడ్ వారి నిర్వహణలో ఉన్న పెట్రోల్ బంకుల్లో మాత్రమే పెట్రోల్ లూజ్ సేల్స్ నిషేధం పక్కాగా అమలు చేస్తున్నారు. మిగతా పెట్రోల్ బంకు ల్లో లూజ్ సేల్స్ యధావిధిగా కొనసాగుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీసులు ఇంకా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగర ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# విశాఖలో జరిగిన ఘటనపై విచారించాలి

## ఎన్నికల సంఘానికి టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి, మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. విశాఖ కంచరపాలెంలో తమకు ఓటు వేయలేదన్న కారణంతో ఓ కుటుంబంపై వైసీపీ నేతలు దాడి చేసిన ఘటనను ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా దృష్టికి తీసుకొచ్చారు. మీడియాపై కేసులు ఎత్తేసి, కేసును తప్పుదారి పట్టించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం పలు ప్రాంతాల్లో జరిగిన హింసపై ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవడంతో పరిస్థితులు అదుపులోకి వచ్చాయని తెలిపారు. హింసను అరికట్టడంలో విఫలమైన కొందరు పోలీసులపై ఎన్నికల కమిషన్ చర్యలు కూడా తీసుకుందని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు విశాఖలో పోలీసులు మీడియాపైనే కేసులు పెట్టి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. విశాఖపట్నంలోని కంచరపాలెంలో వైసీపీకి ఓటు వేయలేదన్న కారణంతో మహిళలపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. వైసీపీకి ఓటు వేయలేదన్న కారణంతోనే తమపై దాడి జరిగిందని బాధితులు చెబుతున్నారని అన్నారు.బాధితులు చెప్పిన విషయాన్నే మీడియా కూడా ప్రచురించిందని చెప్పారు. ఈ ఘటనపై విశాఖ ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు కూడా మీడియా సమావేశం నిర్వహించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారని, కానీ పోలీసులు మాత్రం వైసీపీ నేతలతో కలిసి దాడి ఘటనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బాధితుల గళం వినిపించిన పత్రికలతో పాటు విష్ణుకుమార్ రాజుపైనా కేసులు నమోదు చేశారన్నారు. దాడి ఘటనను మీడియా ద్వారా రిపోర్ట్ చేయడమే నేరమన్నట్లు పోలీసులు కేసు నమోదు చేశారని చెప్పారు. ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రసారం చేయడం తప్పేలా అవుతుందని ప్రశ్నించారు. ప్రాథమిక హక్కులను కాలరాస్తూ మీడియాపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకునేలా ఎన్నికల సంఘం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. విశాఖలో ఎన్నికల అనంతరం హింసను అదుపుచేయడంలో విఫలమైన పోలీసు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులతో మీడియా గళాన్ని నొక్కే ప్రయత్నం చేసిన పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ లేఖను కేంద్ర ఎన్నికల సంఘానికి, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకి కూడా పంపినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు.

# మైనర్ బాలికని మాయమాటలుతో కిడ్నాప్ చేసిన కేసులో ముద్దాయికి 2 సంవత్సరాలు కఠినకారాగారా శిక్ష , జరిమానా

## విజయవాడ కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్ మరియు పోక్సో స్పెషల్ కోర్ట్ ఇన్ చార్జ్ జడ్జి శ్రీ తిరుమల వెంకటేశ్వర్లు తీర్పు

**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంటినుంచి స్కూలుకు వెళ్లిన 15 ఏళ్ల బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నిందితునికి కోర్టువారు 2 ఏళ్ళు కఠిన కారాగార శిక్ష, జరిమాన విధించారు. పోలీసులు కథనం ప్రకారంవిజయవాడ టూటౌన్ పరిదిలో నివసిస్తున్న ఫిర్యాదికి ఒక పాప సంతానం ఉన్నట్లు, ఆ బాలిక (15 సం.) విించిపేట ఏరియాలో పదవ తరగతి చదువుతున్నట్లు ఈ క్రమంలో తేది.10 ఆగస్టు 2022 తేదిన ఆ బాలిక ఇంటి నుండి స్కూల్ కు అని చెప్పి వెళ్లి సాయంత్రం అయినా కూడా ఇంటికి రాకపోవడంతో వెంటనే ఫిర్యాది ఆమె భర్త స్కూల్ నందు మరియు చుట్టుపక్కల విచారించగా ఉదయం వెళ్లిపోయినట్లు తెలుసుకుని వెంటనే ఫిర్యాది టూ టౌన్ పోలీసు స్టేషన్ లో స్కూల్ కి బాలిక కనిపించడం లేదని గతంలో బాలికతో మాట్లాడుతున్న కట్టా అభినయ్ అనే యువకుడిపై అనుమానం ఉందని ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఆ ఫిర్యాదుపై టూటౌన్ పోలీసులు క్రైమ్ నెంబర్556/20 యు/హెచ్ గర్ల్ మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో బాగంగా విచారిస్తున్న సమయంలో ఆ యువకుడే ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకుంటాను అని మాయమాటలు చెప్పి స్కూల్ నుండి గన్నవరంలోని ఒక ఆసుపత్రికి తీసుకువెళ్ళినట్లు తెలియడంతో వెంటనే ఆమిస్సింగ్ కేసును యు/ఎస్ 366(ఎ), 354 (డి) ఐ పి సిఅండ్ సెక్షన్ 12 ఆఫ్ పొక్సో యాక్ట్ కేసుగా ఆల్టర్ చేయడం జరిగింది.ఆ ఘటనపై అప్పటి టూటౌన్ మహిళా ఎస్.ఐ. శ్రీమతి ధనలక్ష్మి ప్రసన్న దర్యాప్తు చేసి ది.22.ఆగస్టు 2022 తేదిన నిందితుడైన విజయవాడ ఓల్డ్ ఆర్ ఆర్ పేట ఏరియాకు చెందిన కట్టా అభినయ్ (21) ని అరెస్ట్ చేసి చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది. విచారణ అనంతరం నిందితుడిపై నేరం బుజువైనందున సోమవారం విజయవాడ పొక్సో కోర్టు ఇన్ చార్జ్ జడ్జి తిరుమల వెంకటేశ్వర్లు నిందితుడు కట్టా అభినయ్ కు 2 సంవత్సరాలు కఠినకారాగారా జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గుజ్జుల నాగి రెడ్డి , సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్, అప్పటి టూటౌన్ మహిళా ఎస్.ఐ. శ్రీమతి ధనలక్ష్మి ప్రసన్న మరియు సిబ్బంది పర్యవేక్షణలో 10 మంది సాక్షులను విచారించడం జరిగింది.

## రానున్న వర్షా కాలం దృష్ట్యా ప్రజలు అప్రమతంగా ఉండాలి - కమీషనర్



**మంగళగిరి, మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మే నెలాఖరుకి చేరుకుంటున్న తరుణం లో మరియు రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని , మన భద్రత మరియు శ్రేయస్సు కొరకు మనమందరం అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని మంగళగిరి తాడపల్లి నగర పాలక సంస్థ ప్రజలందరూ ఈ క్రింది మార్గదర్శకాలను పాటించవలసిందిగా కమీషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు.రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ముందస్తు సమాచారం అందించేందుకు గాను నగర పాలక సంస్థ నుండి ప్రత్యేక కాల్ సెంటర్(నెంబర్ – 7093912653) ఏర్పాటు చేసామని తద్వారా సత్వర పరిష్కార చర్యలు చేపడతామని స్పష్టం చేసారు.అదేవిదంగా ప్రజలు తమ తమ పరిసరాలనందు,డ్రెయిన్ ల నందు చెత్త చెదారం ,ప్లాస్టిక్ వేయరాదని కోరారు.మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు తరుచుగా వస్తాయన్నారు.ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు బయట ఆహారాలకు దూరంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరు కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు బయట ఆహారాలకు దూరంగా ఉండాలన్నారు.సీజనల్ వ్యాధులకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని హెల్త్ సెంటర్లో సంప్రదించాలన్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు, టెస్టు హెల్త్ సెంటర్లో అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు,ముంపుకు గురయ్యే ప్రాంతలనందు విద్యుత్ వైర్లు తెగి పడే ప్రమాదం ఉన్నదని అటు వంటివి గుర్తించిన యెడల వెంటనే నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన సహాయక కేంద్రానికి కాల్ చేసి సమాచారం అందిచాలని తెలిపారు.మరి ముఖ్యంగా గ్రామాల పరిధిలో చెరువులు, వాగులు కోతకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు,తల్లి తండ్రులు తమ చిన్నారులను బయటకు వెళ్ళకుండా చూడవలెనని ,అదేవిదంగా ముంపుకు గురయ్యే ప్రాంత ప్రజలు పైన తెలిపిన కాల్ సెంటర్ కు ముందస్తు సమాచారం అందిస్తే తప్పనిసరిగా తగు పరిష్కార చర్యలు చేపడతామని పేర్కొన్నారు .స్థానిక నగరపాలక సంస్థ మరియు , ఆసుపత్రులు మరియు ఇతర అత్యవసర సేవల దృష్ట్యా అత్యవసర ఫోన్ నంబర్ల జాబితాను ప్రజలందరూ అందుబాటులో ఉంచుకోనవలసినది గా ఆయన నగర ప్రజలను కోరారు.ఈ ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా, వర్షాకాలంలో వచ్చే ప్రమాదాలు మరియు ప్రభావాలను మనం సమిష్టిగా తగ్గించవచ్చు. అదేవిధంగా నగరపాలక సంస్థ యొక్క భద్రత మరియు స్థితిస్థాపకతను నిర్ధారించడానికి ప్రజల యొక్క సహకారం మరియు అప్రమత్తత చాలా ముఖ్యమైనవని అయన స్పష్టం చేశారు.

## గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బురద గుంటలుగా తయారైన రోడ్లు

■ శ్రీ లక్ష్మీనరసింహా స్వామీ కాలనీ ప్రజలను పట్టించుకునేది ఏవరు...? ■ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజి,కరెంట్ స్థంబాల కోసం ప్రజల ఎదురుచూపులు ■ ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను నేతలు నెరవేర్చాలి ■ శ్రీ లక్ష్మీనరసింహా స్వామీ కాలనీ వాసి మహేందర్

**జవహర్ నగర్,మే,20:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బురద గుంటలు గా తయారైన రోడ్లు రోజు సాయంత్రం సమయంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో కాలనీ నుండి బయటకు రావాలంటే ఇబ్బందిగా మారిందని ఇప్పటివరకు మా కాలనీ



ఇటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఇక్కడి ప్రజలు అంటున్నారు. లక్ష్మీ నరసింహ కాలనీ నివాసితుడైన భాషిపాక మహేందర్ మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్,28వ డివిజన్,శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ ప్రజలంతా రోడ్లు, భూగర్భ డ్రైనేజీ తో పాటు కరెంట్ సప్లై కూడా సరిగా లేక వరుసగా వచ్చే వర్షాలకు రాత్రి సమయాల్లో భయపడుకుంటూ నిద్రపోవల్సి వస్తుందని,గత అసెంబ్లీ ఎన్నికల ముందు డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ మేయర్ మేకల కావ్య,28వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్,లక్ష్మీ నరసింహ కాలనికి సిసి రోడ్డు సాంక్షన్ అయ్యిందని ఎన్నికలు అనంతరం కాలనికి సీసీ రోడ్లు వేస్తారని మాటిచ్చారు. ఎన్నికలు ముగిసి ఇన్ని రోజులైనా మమ్మల్ని పట్టించుకునే నాదులే లేరని,ఇప్పుడు కురిసే చిన్న చిన్న వర్షాలకే మా కాలనీ అంత బురద మయంగా మారి,కాలనీ రోడ్లంతా బురద కుంటలుగా ఉంటున్నాయని, ఇండ్లల్లో నుండి బయటకు వచ్చే పరిస్థితి లేదని వర్షాకాలం వచ్చే నాటికి మా పరిస్థితి అద్వానంగా ఉంటుందని,మా సమస్యల ను ముందుగానే గ్రహించి ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను నేతలు నెరవేర్చాలని కాలనీ ప్రజలంతా హామీలిచ్చిన నాయకులను, మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. వర్షాలు వచ్చినప్పుడల్లా కాలనీ చుట్టుపక్కలంతా గుట్టలు,చెట్లు, పుట్టలు ఉంటాయి కాబట్టి, వర్షాలకు పాములు, తేల్లు, పురుగు పూసి బయటకు వస్తాయి, వాటి వల్ల కుటుంబ సభ్యులకు పిల్లలకు రాత్రి సమయాల్లో బయటకు వస్తే ప్రమాదలు ఉంటాయాని, అందుకని పిల్లలను బయటకు రాకుండా మనమే చూసుకోవాలని రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, కరెంట్ స్థంబాల కోసం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ వాసులు పడిగాపులు కాస్తున్నమన్నారు. ఇప్పటికైనా మా కాలనీవాసుల బాధలు పట్టించుకోవాలని మున్సిపల్ అధికారులను స్థానిక కార్పొరేటర్ ను కాలనీలో కనీసం వసతులు కల్పించాలని కోరారు.

## తెలుగు వారి తెగువకు నిలువెత్తు నిదర్శనం 'ఆంధ్రకేసరి'

### –రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా, ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఎంతో ఆదర్శనీయమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉ పాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద సోమవారం టంగుటూరి విగ్రహానికి పూలమాలలు వేసి సోమవారం ఘన నివాళులర్పించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. అతి సామాన్య కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని మల్లాది విష్ణు అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ పిలుపుతో తన న్యాయవాది వృత్తిని విడిచి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారన్నారు. వందేమాతరం, స్వదేశీ ఉద్యమ సమయాల్లో అనేక సభలకు అధ్యక్షత వహించారని తెలిపారు. దేశం కోసం న్యాయవాద వృత్తిని విడిచి, ఆర్జనను ప్రజలకు పంచిపెట్టిన ప్రకాశం స్ఫూర్తి ఈతరం యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆయన ప్రారంభించిన స్వరాజ్య పత్రిక స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఆంధ్ర ప్రజల అకుంటిత ధైర్యసాహసాలకు, అసమాన త్యాగనిరతికి టంగుటూరి మారుపేరుగా నిలిచారని.. తెల్లవాడి తూటాకు గుండెను చూపిన ధీశాలి అని కొనియాడారు. 1952లో భారీ వరదలు వచ్చిన సమయంలో పార్లమెంటులో పోరాడి ప్రభుత్వ నిధులతో కృష్ణానదిపై బ్యారేజీ నిర్మాణానికి పూనుకున్నారన్నారు. 1954 న సీఎం హోదాలో బ్యారేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో.. బ్యారేజీకి ఆయన పేరు పెట్టారని తెలిపారు. ఆ మహనీయుని ఆదర్శాలే స్ఫూర్తిగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ఆయన బాటలోనే పయనిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రకాశం పంతులు ధైర్యాన్ని, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 33వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్లు చల్లా సుధాకర్, దోనేపూడి శ్రీనివాస్, నాయకులు దమ్మాలపాటి చంద్రశేఖర్, సౌమ్య బాబు, పరసా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏ.ఎస్.ఐ. ఎన్.వి.వి. రమణ

■ పార్థివ దేహానికి నివాళి అర్పించిన పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ

■ అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు.



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిదిలో సి.సి.ఎస్. నందు విధులు నిర్వహిస్తున్న ఏ.ఎస్.ఐ.–898 ఎన్.వి.వి.రమణా రావు ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిదిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు సమీపంలోని జూపూడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన రాత్రి పికెట్ బందోబస్త్ విధులు నిర్వహిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ



మృత్యువాత పడ్డారు. ఏ.ఎస్.ఐ. పార్థీవ దేహాన్ని కుటుంబ సభ్యులు పటమట లోని వారి స్వగృహం నందు సందర్శానార్థం ఉంచడం జరిగింది.పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ , డి.సి.పి. హరికృష్ణ , ఇతర అధికారులతో కలిసి ఏ.ఎస్.ఐ. ఎన్.వి.వి.రమణ ఇంటికి వెళ్లి ఏ.ఎస్.ఐ. పార్థీవ దేహానికి పూలమాలతో నివాళి అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించడం జరిగింది. అనంతరం వారి కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, భగవంతుడు మానసిక స్థైర్యం ఇవ్వాలని, పోలీస్ శాఖాపరంగా ఆ కుటుంబానికి అండగా వుండి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వపరంగా రావలసిన ప్రయోజనాలు వచ్చే విధంగా అన్నిరకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ తెలియజేశారు.అనంతరం పోలీస్ అధికార లాంచనాలతో ఏ.ఎస్.ఐ. ఎన్.వి.వి.రమణ అంత్యక్రియలను ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారితోపాటు, డి.సి.పి. టి.హరికృష్ణ , ఎస్.బి.ఏ.డి.సి.పి. టి.కనకరాజు , సి.సి.ఎస్. ఏ.సి.పి. స్రవంతి రాయ్ గారు, ఏ.ఆర్. ఏ.సి.పి. డి.ప్రసాద్ , ఇన్స్పెక్టర్లు ఎం.సత్యనారాయణ , మోహన్ రెడ్డి , ప్రసాద్ కుమార్ , లక్ష్మినారాయణ , ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.సోమయ్య మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొని ఏ.ఎస్.ఐ. పార్థీవ దేహానికి నివాళి అర్పించారు

## ఎన్డీయే కూటమి కి 140 స్థానాలు పైగానే వస్తాయి

### దళితరత్న పరిశపోగు రాజేష్ ఎంతో ధీమాగా వెల్లడి




**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేద ప్రజల ఆశాజ్యోతి దళిత బడుగు బలహీన వర్గాల శ్రేయోభిలాషి నారా చంద్రబాబు నాయుడు పట్టాభిషేకానికై దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారని దళితరత్న పరిశపోగు రాజేష్ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక పత్రికా ప్రతినిధులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళిత రత్న పరిశపోగు రాజేష్ మాట్లాడుతూ తెలుగుదేశం కూటమికి 140 స్థానాలు పైనే వస్తాయని దళిత రత్న రాజేష్ ధీమా వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన విచక్షణ రహితంగా కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేశారని ముఖ్యంగా దళిత వర్గాలపై విరుసుకు పడ్డారని అందుకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు కసితో రాత్రి 8 గంటల వరకు క్యూలో నిలబడి ఓట్లు వేశారని, జగన్ పరిపాలన పోవాలని, ముఖ్యంగా మహిళామ తల్లులు అత్యంత ఆసక్తితో ఓట్లు వేశారని వారికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ తరఫున పాదాభివందనం చేస్తున్నామని కీచక పాలన పోయి రామరాజ్యం రావాలని వైసిపి నాయకుల మంత్రుల స్వరాలు గత రెండు రోజులుగా మారాయని అధికారంలో ఉంది జగన్మోహన్ రెడ్డి అయితే పోలీసులు తెలుగుదేశం పార్టీకి సపోర్ట్ చేశారని మంత్రులు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వర్ణించిన చందంగా వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని ఈవీఎంలను జాగ్రత్తగా చూడవలసిన బాధ్యత ఎలక్షన్ కమిషన్ ఈసీ పైన ఉందని, విజయవాడ పార్లమెంటు పరిధిలోని పార్లమెంట్ సభ్యునిగా కేశినేని శివనాద్ (చిన్ని) అలాగే పార్లమెంటు పరిధిలోని శాసనసభ్యులుగా పోటీ చేసిన వారందరూ అఖండ మెజార్టీతో గెలుస్తారని తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులకు కార్యకర్తలకు కూటమి గెలుపు కోసం పనిచేసిన వారందరికీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ "దళితరత్న" పరిశపోగు రాజేష్ అభినందనలు తెలియజేశారు.

## "బ్రెయిన్ డెడ్ మృతదేహానికి నివాళు లర్పించిన" ఎమ్మెల్యే

### మృతురాలి పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి అండగా నిలుస్తామన్న ఎమ్మెల్యే



**అడ్డగూడూరు: మే20 (వార్త ప్రభ)** మండలంలోని జానకీపురం గ్రామానికి చెందిన చింత కల్పన వయస్సు 37 సంవత్సరాలు బ్రెయిన్ డెడ్ అయి నిమ్స్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది, ఆమెకి భర్త ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు.ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మందుల సామేల్ కి తెలియజేయగా వెంటనే స్పందించి మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. పిల్లల ఉన్నత చదువులకు నా తరపు నుండి సహాయ%శీ% చేస్తానని భరోసా కల్పించారు.





తాజాగా ప్రారంభమైన "ఇండియా నెక్స్ట్' యూట్యూబ్ చానల్ లైవ్ ప్రసారంలో ఇండియా టుడే విశ్రాంత సంపాదకులు సూర్యప్రకాశరావు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, వైకాపా డాక్టర్స్ సెల్ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డా. అంబటి రాధాకృష్ణ, తేదె అధికార ప్రతినిధి ఎస్ పి సాహెబ్ **–వార్తా ప్రభ, విజయవాడ**

## "న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఫౌండర్ మరియు సెక్రెటరీ సాయి వినయ్ కుమార్ కు ఘనసత్కారం"






**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బందర్ రోడ్, హెటల్ వివంత లో రోటరీ క్లబ్ మిడ్ టౌన్ నిర్వహించిన కార్యక్రమంలో పలు ఎన్జీవో సంస్థలు సత్కరించగా అందులోని భాగంగా న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సంస్థ సేవలను ప్రశంసిస్తూ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ ను సోమవారం ఘనంగా సత్కరించారు. ఉచిత విద్య ద్వారా ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభలు చాటేలా మరియు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల విద్యార్థిని విద్యార్థులకు గణచారినులకు ( హిజ్రా) పౌష్టికాహారం అందించడం మెడికల్ క్యాంపు ద్వారా పలు వ్యాధులపై, మానసిక ఒత్తిడి పై మత్తు పదార్థాల చెడు అలవాట్లు పై బాల్య వివాహాలు,బాల కార్మికుల వ్యతిరేకత, రక్తదానం, అవయవ దానం, పెద్దలపట్ల క్రమశిక్షణ, పశు పక్షుల మీద ప్రేమ వంటి ఎన్నో పిల్లలకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిసస్తున్న సాయి వినయ్ లాక్ డౌన్ వంటి కష్టకాలంలో ఇతర ప్రత్యేక రోజులలో పేద ప్రజలకు భోజనాలు మందులు విద్యార్థులకు చదువుకు సంబంధించిన పరికరాలు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మరెన్నో కార్యక్రమాలు నిర్వహించిన సంస్థ సభ్యులందరి తరపున సాయి వినయ్ కుమార్ ఘనంగా సత్కరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ గవర్నర్ దత్త సుబ్బారావు, ప్రెసిడెంట్ సాధు ప్రసాద్, ఆర్గనైజర్ కమిటీ మెంబర్స్ ఉ సిరిక జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తం గా ఉండాలి

### –కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పిలుపు

**శేరిలింగంపల్లి,మే 20 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామం లో భూగర్భడ్రైనేజి ఓవర్ ఫ్లో సమస్యను సోమవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి వాసులు తో కలిసి పరిశీలించారు.గత కొన్ని రోజులుగా భూగర్భ డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహించడంతో స్థానిక ప్రజలు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే అక్కడి సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.డ్రైనేజీ శాశ్వత పరిష్కారం కోసం



యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు.నగరంలో కురుస్తున్న వర్షానికి కాలనీలలో రోడ్లు జలమయం కావడంతో రోడ్ల పై ఉన్న వరద నీటిని వెంటనే కాలువల్లోకి మళ్లించాలని,కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని అధికారులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని కాలనీలు వరద ముంపునకు గురికాకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సహాయక చర్యలు చేపట్టడంతో పాటు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,రంగస్వామి,మధు,స్థానిక నేతలు, కార్యకర్తలు హెచ్ఎండబ్ల్యుఎస్ సూపెర్వైసోర్ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల గురువుకు వందనం అభివందనం..





**గుడివాడలోని జివి పూర్ణచంద్రరావు హాల్లో అక్కినేని నాగేశ్వరరావు కళాశాల పూర్వ విద్యార్థులు కదం తొక్కారు. తమ అభిమాన తెలుగు అధ్యాపకులు శ్రీ నూతులపాటి రాఘవరావు గారి వందవ పుట్టిన రోజు వేడుకలను భక్తి శ్రద్ధలతో సందడిగా జరిపారు. వందేళ్ల పుట్టిన రోజు జరుపుకునే అదృష్టం ఈరోజుల్లో అపూర్వం అద్భుతం అంటూ ఓ గుండెలు పిండే మాట పలికారు. దూరమైన తమ తండ్రికే వందేళ్ల పండుగ చేస్తున్న ఫీలింగ్ తో వచ్చిన ప్రతిఒక్కరూ హర్షధ్వానాలతో ఆయనకు ఘన సన్మానం చేశారు. మళ్ళీ మళ్ళీ ఇటువంటి అవకాశం రాదనే ఆనందంతో క్యూ కట్టి గురువు గారి పాదాలను స్పర్శించి ఆయన ప్రేమతో దీవిస్తుంటే పులకించి పోయారు.**

ఈ అపురూప కళాఖండానికి సారథ్యం వహించే బృహత్తర అదృష్టం నాకే దక్కింది. నాతోపాటు నిలిచిన బొడ్డపాటి చంద్రశేఖర్ అంచనాలు దాటిన ఆ శిష్య వెల్లువను చూసి మిత్రమా నువ్వే సరి అని అప్పగించారు. ఇది నాకు మరో అదృష్టం. రాఘవరావు గారి కుటుంబ సభ్యులు యావత్తు ముగ్గురు అమ్మాయిలు ముగ్గురు అబ్బాయిలు తమ జీవిత భాగస్వాములతో పిల్లలు మునిమనవరాళ్ళతో నిండుగా పాల్గొని వేడుకలకు వెలుగు తెచ్చారు. మూడున్నర గంటల పాటు సాగిన ఈ పండగ వేదికపై నిరాటంకంగా మ్రోగిన నా కంఠధ్వని పట్ల అటు కుటుంబ సభ్యులు, ఇటు మిత్రులు, ప్రేక్షకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం ముదావహం. ఎన్నారార్ మాష్టారు కంఠం కూడా వందేళ్ల ముదిమిలోనూ ఏ మాత్రం తగ్గకుండా కంచు కంఠంలా పలికింది. వారిచ్చిన సందేశంలో మితంగా భాషించి అమితంగా ఆధ్యాత్మిక ప్రగతి గురించి ఆలోచించమని అన్నారు. లౌకిక సుఖాలు కలకాలం నిలిచి ఉండవని జీవితాన్ని తరించే సాహిత్యం, శోధనా, సాధనా చేసి నిష్కామంగా ఉండటం సాధన చేయాలని కోరారు. కుటుంబ పాలనకు తన జీవిత లక్ష్యానికి సంబంధం లేదని నిరాడంబరత అలవాటు చేసుకోవాలి అని పిలుపు ఇచ్చారు. పలువురు ప్రముఖులు ప్రసంగించినా పోటెత్తిన శిష్యగణం వెల్లువలో నూతులపాటి రాఘవరావు మాష్టారి శత వసంతాల సంబరాలు అంబరాన్ని తాకాయి. వందేళ్ల గురువుకు ఘనంగా జేజేలు పలికి తెలుగుదనానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచి, జీవితాన్ని స్వచ్ఛందంగా తెలుగు భాష కోసం, సాహిత్య సేవ కోసం అంకితం చేసిన నూతులపాటి రాఘవరావు గారి సంపూర్ణ జీవితం ధన్యం పుణ్యం అనన్య సామాన్యం అని కీర్తించారు. అందరికీ దక్కని ఈ అరుదైన అద్భుతమైన కార్యక్రమం, తమ తండ్రిని తిరుపతి నుంచి గుడివాడ తీసుకుని వచ్చి అందరితో కలిపిన చిన్న పుత్రుడు ఉమాశంకర్ భవానీ దంపతులను అంతా శ్లాఘించారు. నేను కళాశాలలో వారి ప్రత్యక్ష శిష్యరికంతో పాటు నా 18 వ యేట గుడివాడ గ్రంథాలయం లో యువకవిగా అడుగుపెట్టిన రోజు నుంచి జర్నలిస్టు గా మారిన ప్రతి వేదికలో ఆయనే స్వయంగా సాక్షి. ప్రతి సందర్భంలోనూ నా కవిత్వాన్ని సమగ్రంగా విశ్లేషించి విమర్శించిన పెద్దలు వారే. నన్ను అభినవ శ్రీ శ్రీ గా బాలబంధు బి.వి.నరసింహారావు గారు కీర్తించగా దానికి ప్రజా బాహుళ్య ముద్ర వేసి సమర్థించిన సవ్యసాచి నూతులపాటి రాఘవరావు మాష్టారు. వారి స హృదయానికి గీటురాయి గా నన్ను ఈరోజు దగ్గరకు తీసుకొని నా శరీరాన్ని తడిమి తడిమి చేతులను రుద్ది..మీ కంఠం వినగానే నా హృదయానికి ధైర్యం వచ్చింది. ఈ కార్యక్రమానికి తిరుగులేదని.. అని ఆశీర్వదించారు. ఆ చర్య చూసిన లయన్ చటర్జీ గారు మీ పట్ల ఆయన ప్రేమ..అంతా చూశాను సార్...అంటూ నిండుగా నవ్వేశారు. ఈ కార్యక్రమంలో నాకు సహకరించిన వల్లభనేని కిషోర్ అన్న, కొడాలి వెంకటేశ్వరరావు గారు, బొడ్డపాటి చంద్రశేఖర్ గారు, నూతులపాటి ఉమాశంకర్ వారి కుటుంబ సభ్యులు, యావత్తు ఎన్నారార్ శిష్యగణానికి జేజేలు.



**–డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది)**

# రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ

- హాజరైన రోటరీ ప్రముఖులు
- జర్మనీ నుంచి విచ్చేసిన నిపుణుల బృందం
- సుమారు 300 మంది దివ్యాంగ లబ్ధిదారులకు జెమ్ ఎంకే1 హ్యాండ్స్
- మంగళగిరి డిగ్రీ కాలేజ్ లో వారం పాటు కొనసాగనున్న శిబిరం





**మంగళగిరి,మే 20 (వార్తాప్రభ) :** హృదయాలను కదిలించాయి.. తలో చేయి వేశాయి. చేతులన్నీ కలిశాయి.. చేతుల్లేని దివ్యాంగులకు అధునాతన కృత్రిమ చేతులను ఉచితంగా అందించే బృహత్తర ప్రాజెక్టు బాధ్యతను రోటరీ ఇంటర్నేషనల్ చేపట్టింది. నిరుపేదలు మరియు దివ్యాంగులైన లబ్ధిదారులకు సుమారు 300 జెమ్ ఎంకే1 కృత్రిమ చేతులను జర్మనీ దేశం నుంచి దిగుమతి చేసుకుని మంగళకరం 2024 పేరిట ఉచితంగా అందించే ప్రతిష్టాత్మక సర్వీసు ప్రాజెక్టును అమలు చేసేందుకు మంగళగిరి రోటరీక్లబ్ ముందుకువచ్చింది. గత డిసెంబరులోఎల్ఎన్4 ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహించిన స్ఫూర్తితో మంగళకరము 2024 పేరిట జెమ్ ఎంకే1 హ్యాండ్స్ ఉచిత పంపిణీకి మంగళగిరి రోటరీ క్లబ్ మే 20వ తేదీ సోమవారం స్థానిక వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో శ్రీకారం చుట్టింది. భారతదేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ సర్వీసు ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 పీడీజీ డాక్టర్ రవి వడ్లమాని, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ కె.శరత్ చౌదరి, డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని డాక్టర్ ఎస్.వి.రామప్రసాద్, పీడీజీ అన్నె రత్నప్రభాకర్, ఐపీడీజీ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, పీడీఆర్ఆర్ వేణుగోపాల్ యలమంచిలి, వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజ్ గౌరవాధ్యక్షులు డాక్టర్ గోలి రామ్మోహనరావు, ది హ్యాండ్ ప్రాజెక్టు వ్యవస్థాపకులు క్రిస్ గల్లీ (జెర్మనీ), మంగళగిరి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ అందె రేవంత్, సెక్రటరీ గాజుల శ్రీనివాసరావు, ట్రెజరర్ నూతలపాటి వెంకటేశ్వరరావు, సర్వీసు ప్రాజెక్టు డైరెక్టర్ అందె మురళీమోహన్, ప్రాజెక్టు చైర్మన్ అనిల్ చక్రవర్తి, రోటేరియన్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో పీడీజీ డాక్టర్ రవి వడ్లమాని మాట్లాడుతూ మంగళగిరి రోటరీ క్లబ్ వారు కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడంపై ముందుగా అభినందనలు తెలియజేస్తున్నాను. వారం రోజులపాటు నిర్వర్తించే ఈ సర్వీసు ప్రాజెక్టులో లబ్ధిదారులకు అందించే ఈ కృత్రిమ చేతులను జర్మనీ సంస్థ నుంచి తెప్పించడం జరిగిందన్నారు. ఈ కృత్రిమ చేతులను అమర్చేందుకు జర్మనీ దేశంనుంచే కాకుండా న్యూజిలాండ్, ఆఫ్రికాలోని పలు దేశాలనుంచి మిత్ర బృందం విచ్చేసిందన్నారు. మంగళకరము అనే ఈ ప్రాజెక్టు ఏడు రోజులపాటు సుమారు 300 మంది లబ్ధిదారులకు కృత్రిమ చేతులను అమర్చుతారని తెలిపారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుకు సుమారు ?.1.35 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని, రోటరీ అంతర్జాతీయ సంస్థ ముఖ్యంగా జర్మనీనుంచి వచ్చిన మిత్రులు వారే అవయవాలను అక్కడినుంచి తీసుకువచ్చి బిగించడం ముదావహమని రవి వడ్లమాని పేర్కొన్నారు.

**ఎక్కడిక్కడినుంచో లబ్ధిదారులు...** భారతదేశంలోనే తొలిసారిగా చేపట్టిన జెమ్ ఎంకే1 కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ కార్యక్రమానికిగాను మంగళగిరి రోటరీ క్లబ్ ప్రతినిధులు ఎంతగానో శ్రమించారు. వివిధ మార్గాల్లో విస్తృత ప్రచారం చేయడంతో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలనుంచి దివ్యాంగ లబ్ధిదారులు రిజిస్టర్ చేసుకున్నారు. తొలి రోజు 35 మంది లబ్ధిదారులకు కృత్రిమ చేతులను అమర్చేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. జర్మనీ నుంచి విచ్చేసిన నిపుణుల బృందం దివ్యాంగులకు అవగాహన కల్పిస్తూ ఈ ప్రక్రియను చేపట్టింది. విషాధ ఘటనల్లో చేతులు కోల్పోయిన చిన్నపిల్లలు మొదలు పెద్ద వయసు గల దివ్యాంగులు తమకు చేదోడు లభిస్తోందన్న నమ్మకంతో ఎంతో ఓపికగా వేచివున్నారు. జర్మనీ నుంచి విచ్చేసిన నిపుణుల బృందం కూడా చాకచక్యంగా కృత్రిమ చేతులను అమర్చుతూ దివ్యాంగుల్లో మనోధైర్యాన్నింపగా.. పర్యవేక్షిస్తున్న రోటరీ ప్రతినిధులు ప్రతిష్టాత్మకమైన సర్వీసు ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామన్న సంతృప్తి వారిలో ఉత్సాహాన్నింపింది.

# వీరవల్లి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



**హనుమాన్ జంక్షన్,మే 20 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీర వల్లి శాఖ గ్రంథాలయంలో మే 15వ తారీకు నుంచి జూన్ 7వ తారీకు వరకు నిర్వ హించే వేసవి విజ్ఞాన శిబిరాన్ని గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకా ల అంశాలతో పాటు పుస్తక పఠనం విద్యార్థులకు ఉపయోగపడే కథలు ఇండోర్ గే మ్స్ చెస్, క్యారమ్స్ ఇతర పోటీలను నిర్వహించి విద్యార్థులు ఎండల బారిన పడకుండా ఇటువంటి దురాలవాటులకు లోను కాకుండా చక్కని వాతావరణంలో ఉద యం 8 గంటల నుండి 12 గంటల వరకు గ్రంథాలయంలోనే ఉండి విజ్ఞానాన్ని పెంపొందిం చుకోవడం జరుగుతుందని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోడేబోయినబాబి, గ్రంథాలయ అధికారి స్వర్ణలత తెలియ జేశారు. ఈ శిబిరంలో పిఆర్ఎంపి డాక్టర్ రామకృష్ణ, ఎస్ త్రిపురాంబ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ అభ్యర్థుల "భవితవ్యం" ఈవీఎం బాక్స్ లలో !

- అభిమానుల "గుండెలు" వారి గుప్పెట లో ?



**విస్సన్నపేట,మే 20 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అమెరికా ప్రయాణం ప్రచారం లేకపోయిన వైసిపి పార్టీ రథసారథి లండన్ వెళ్లడం మాత్రం సీన్ టు సీన్ ఒక వర్గం మీడియా ప్రచారం చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. గవ్వల శాస్త్రం అంకెల శాస్త్రం జాతకం ప్రశ్న శాస్త్రం వీరితోపాటు సైపాలజిస్టులు సర్వే వెరసి రెండు వర్గాలుగా విడిపోయినట్లు ఒక వర్గం కూటమి వర్గం తరపున అమరావతి రాజధానిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారని వేరొక వర్గం విశాఖపట్నం సాగర తీరాన సాయం సంధ్య వేళలో వైజాగ్ రాజధానిగా వైఎస్ జగన్మోహన రెడ్డి నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా చేసేందుకు ముహూర్తం ఫిక్స్ అయిందని చెప్పటం సామాన్య కార్యకర్తలు మాత్రం తమ గుండెలను గుప్పెట లో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నారంటే ఎలాంటి అతిశయోక్తి లేదని చెప్పాలి. మూడు ముళ్ళు తొమ్మిది అనేది ప్రపంచంలో అక్కడికి వెళ్లిన ఎవరు కూడా విభేదించేవారు ఉండరు కానీ ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల విషయంలో మీడియా మొదలుకొని అన్ని రంగాలలో నిష్ణాత్తునులు అయిన వారు కూడా తాము చెప్పే గవ్వల శాస్త్రం జాతకం ప్రశ్నా శాస్త్రం చివరకు సైపాలజిస్టులు కూడా పలు రకాల శాంపిల్స్ సేకరించి వేరువేరుగా తమ అభిప్రాయాలను విడివిడిగా చెప్పటం వైసీపీ మరియు కూటమి సానుభూతిపరులను నిద్ర పట్టని రాత్రులు గడిపేందుకు పై వారందరూ ప్రత్యక్షంగా పరోక్షంగా కూడా కారణభూతులయ్యారని చెప్పటంలో ఎలాంటి అనుమానాలు లేవని పలువురు అనుకుంటున్నారు.

# రంగన్నగూడెంలో యార్లగడ్డకు అభయాంజనేయస్వామి ఆశీస్సులు అందచేసిన టిడిపి మహిళా ప్రజాప్రతినిధులు



**హనుమాన్ జంక్షన్,మే 20 (వార్తాప్రభ) :** రంగన్నగూడెం గ్రామానికి టిడిపి నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ను పరామర్శించటానికి విచ్చేసిన గన్నవరం ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, మాజీ సర్పంచ్ శ్రీమతి ఆళ్ళ మణికృష్ణ, రంగన్నగూడెం గ్రామ తెలుగు మహిళా అధ్యక్షురాలు దోనవల్లి నాగశిరోమణి తదితరులు ఈరోజు ఉదయం హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో యార్లగడ్డ రాబోయే శాసనసభ ఎన్నికల కౌంటింగ్ లో ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేసి తీసుకువచ్చిన స్వామివారి శేషవస్త్రాన్ని యార్లగడ్డ మెడలో వేసి అక్షింతలు వేసి ఆశీర్వదించి ఆత్మీయ హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

# సుబ్బు సేవలు అభినందనీయం



**కాకినాడ,మే 20 (వార్తాప్రభ) :** నారా లోకేష్ యువజన ఫౌం డేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని పిఠా పురం నారా లోకేష్ యువ జన ఫౌండేషన్ అధ్యక్షుడు మాదేపల్లి నాగేశ్వరరావు కొనియా డారు.సుబ్బు పుట్టినరోజు సందర్భంగా కాకినాడలో సుబ్బు స్వగృహంలో మర్యాద పూర్వకంగా మాదేపల్లి నాగేశ్వరరావు ,టిడిపి నాయకులు పర్వత సురేష్ శంఖవరం సత్తిబాబు, రామిశెట్టి శివ కలిసి సుబ్బు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆయురారోగ్యాలతో, సంతోషకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్పీ

**పల్నాడు, మే 20 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా మలికా గార్గ్ బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతలను అదుపులోకి తేవడమే తన ముందున్న లక్ష్యమని చెప్పిన ఆమె.. కొన్ని ఘటనల కారణంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయన్నారు. నాయకులు చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పల్నాడు జిల్లాలో ప్రశాంత వాతావరణానికి కృషి చేస్తానని తెలిపారు. పోలీసు అధికారులు తప్పుడు చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి మాత



**పెడన,మే 20 (వార్తాప్రభ) :** శ్రీ వాసవి మాత జయంతిని పురస్కరించుకొని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు శ్రీ వాసవి జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మూడవ రోజు సోమవారం శ్రీ వాసవి మాతకు లక్ష మల్లెల పుష్పార్చన పూజా కార్యక్రమాన్ని 80 మంది మహిళలుతో శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు శ్రీ లలితా పారాయణం చదివారు. శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని మేళ తాళాలతో పురవీధులలో ఊరేగించారు. ఊరేగింపులో పాల్గొన్న ఆర్యవైశ్యులు, పలువురు భక్తులు జై వాసవి జై జై వాసవి అని అంటూ నామస్మరణంతో ఈ ప్రాంతం మారుమ్రోగింది పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు ఈరోజు ఉభయ దాతలైన శ్రీమతి కొల్లిపర కృష్ణకుమారి తీర్థప్రసాదములను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ మంగళవారం జరగనున్న ఆర్యవైశ్య అన్న సమారాధన కార్యక్రమానికి పెడన పట్టణ, మండలంలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా కార్యదర్శి జవాజి నాగు పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద, కొల్లూరి మంజులత అధ్యక్షులు తమ్మన లక్ష్మీ తయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ, మామిడి రేణుక తదితరులు పాల్గొన్నారు.


# మెదడును చురుగ్గా ఉంచాలంటే..?




- మెమరీ పవర్ ను పెంచే బ్రెయిన్ గేమ్స్
- క్రాస్ వర్డ్ పజిల్స్ తోనూ మెదడుకు మేత
- వ్యాయామం, కుట్లు అల్లికలతో పెరగనున్న ఏకాగ్రత

**వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు**

ఉరుకులు పరుగుల జీవితంలో రోజువారీ పనులను చక్కబెట్టేందుకు మెదడు ఆరోగ్యంగా ఉండడం ఎంతో అవసరం.. శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, ఫిట్ గా ఉండడానికి వ్యాయామం చేసినట్లే రోజూ బ్రెయిన్ ఎక్సర్ సైజ్ చేయడమూ ముఖ్యమేనని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మెదడుకు మేత పెట్టేందుకు రోజూ చేయాల్సిన కొన్ని పనులను సూచించారు. దినపత్రికలలో వచ్చే క్రాస్ వర్డ్ పజిల్ తో కుస్తీ పట్టడం ఇందులో ఒకటి. ఈ పజిల్స్ పూర్తిచేయడం అలవాటుగా చేసుకుంటే బ్రెయిన్ కు తగిన వ్యాయామం కల్పించినట్లేనని అంటున్నారు. మెదడు ఉత్తేజితం కావడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి క్రాస్ వర్డ్ పజిల్స్ ఉపయోగపడతాయని చెప్పారు. బ్రెయిన్ ఎక్సర్ సైజ్ చేయడం ద్వారా జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవడంతో పాటు థింకింగ్ స్కిల్స్ పెంచుకోవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ పట్టుకుని సోషల్ మీడియాలో మునిగితేలడం కాకుండా ఆన్ లైన్ లో అందుబాటులో ఉన్న బ్రెయిన్ గేమ్స్ ఆడడం వల్ల మెమరీని మెరుగుపర్చుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. జిగ్ సా పజిల్స్ పూర్తిచేయడం కూడా మెదడుకు మంచి వ్యాయామంలా ఉపయోగపడుతుందన్నారు. కుట్లు, అల్లికలకు ఎంతో ఏకాగ్రత అవసరమని, దీనివల్ల మెదడు చురుగ్గా ఉంటుందని వివరించారు. డ్యాన్స్ అంటే ఇష్టపడే వారు ఎంచక్కా మంచి మ్యూజిక్ పెట్టుకుని సరదాగా స్టెప్పులేస్తూ మెమరీ పవర్ ను పెంచుకోవచ్చని చెప్పారు. ఇక, శరీర దృఢత్వానికి తోడ్పడే కసరత్తులు మెదడునూ ఉత్తేజితం చేస్తాయని, నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఇటు శరీరాన్ని, అటు మెదడునూ ఫిట్ గా ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



# చర్మం నిగనిగ మెరవాలంటే ఈ ఫుడ్ తీసుకోండి!

- గ్లామర్ కు ప్రాధాన్యత ఇస్తున్న యువత
- ప్రస్తుత లైఫ్ స్టయిల్ లో పెరుగుతున్న మానసిక ఒత్తిళ్లు
- స్వచ్ఛమైన గాలి కరవు
- ఇలాంటి నేపథ్యంలో, చర్మ కాంతికి పలు ఆహార పదార్థాలను సూచిస్తున్న నిపుణులు




కాంతులీనే చర్మం తమ సొంతం కావాలని కోరుకోని వారు ఎవరుంటారు చెప్పండి! చర్మ సౌందర్యం కోసం యువతీయువకులు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. మార్కెట్లో దొరికే క్రీములు కొన్ని ఖరీదైనవి అయినప్పటికీ, ఖర్చుకు వెనుకాడకుండా కొని తమ అందాన్ని పెంచుకునేందుకు ఆరాటపడుతుంటారు. అయితే చర్మ కాంతిని ప్రభావితం చేసే అంశాలు కొన్ని ఉంటాయి. గతంతో పోల్చితే ఇప్పుడు గాలి నాణ్యత తగ్గిందన్నది వాస్తవం. పరిశ్రమలు పెరిగాయి, వాహనాలు పెరిగాయి... దాంతోపాటు కాలుష్యం కూడా పెరిగింది. ఇదంతా ఒకెత్తయితే జీవనశైలి కారణంగా మానసిక ఒత్తిళ్లు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇవన్నీ కూడా చర్మసౌందర్యంపై ప్రభావం చూపే అంశాలే. మరి కేవలం ఆహారంతోనే చర్మం నిగనిగలాడాలంటే ఏం చేయాలో నిపుణులు ఈ కింది వీడియోలో చెబుతున్నారు. మీ స్కిన్ గ్లామర్ ను పెంచే ఆ ఆహార పదార్థాలు ఏంటో చూడండి.

# రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జట్లకు క్రికెట్ స్పోర్ట్స్ కిట్లను అందజేసిన కొడాలి నాని

**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలోని క్రీడాకారులను ప్రోత్సహించడంలో తాను అన్నివేళలా ముందే ఉంటానని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రెల్లి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రిలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొనే గుడివాడ క్రీడాకారులకు ఎమ్మెల్యే నాని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడివాడ నుండి పోటీల్లో పాల్గొనే మూడు జట్లకు ఎమ్మెల్యే నాని క్రికెట్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో గుడివాడ క్రీడాకారులు ప్రతిభ చూపి విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొంకితల ఆంజనేయ ప్రసాద్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు





**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** నెల్లూరు జిల్లా మొగిలిచర్ల దత్త స్వామి గురువుగారి ఆరాధన ఉత్సవాలు సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ పోలీస్ అవుట్ పోస్ట్ గేటు దగ్గర సుమారు 500 మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ ట్రాఫిక్ (ఏ.ఎస్.ఐ.) వి. భాగ్యవతి సహకారం అందించగా, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, కంతేటి హరిబాబు, ట్రాఫిక్ కానిస్టేబుల్ వెంకట్, ఆటో డ్రైవర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. బంటుమిల్లి రోడ్ లో : జయేంద్ర స్వామి గురువుగారి ఆశీస్సుల.. సోమవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గుడివాడ బంటుమిల్లి రోడ్ లోని కంతేటి హరిబాబు గారి ఇంటిదగ్గర మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ ట్రాఫిక్ (ఏ.ఎస్.ఐ.) వి. భాగ్యవతి మరియు దేసు నాగలక్ష్మి ల సహకారం 1500 మందికి మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, విజ్జిరాతి శ్రీనివాస్, కంతేటి హరిబాబు, జాజుల తాతారావు, కుంభం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ లో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు

● ఎన్టీఆర్ ఫ్యాన్స్ వారిచే కేక్ కటింగ్, వృద్ధులకు పండ్లు పంపిణీ..



**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** పట్టణంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. టౌన్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో విజయవాడ రోడ్డు లోని నెక్ట్స్ థియేటర్ వద్ద జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యల అభిమానులు పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ పుట్టినరోజు కేక్ కట్ చేసిన అభిమానులు ఒకరికి ఒకరు తినిపించుకుంటూ.. జిందాబాద్ ఎన్టీఆర్ అని నినాదాలు చేస్తూ సందడి చేశారు. జూనియర్ ఎన్టీఆర్ రాబోవు సినిమా దేవర దేశవ్యాప్తంగా రికార్డ్ స్థాయి విజయం సాధించాలని అభిమానులు ఆకాంక్షించారు. అనంతరం బైపాస్ రోడ్డులోని మమత వృద్ధుల ఆశ్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ పండ్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో తేజ మాణిక్యం, పృథ్వి, నాని, నవీన్, శివ, యార్లగడ్డ మురళీ, తిరుపతి, రాయల్ బ్యానర్ కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా అతి చేసిన వ్యక్తిపై రౌడీ షీట్ - పెనమలూరు సిఐ

**పెనమలూరు,మే 20 (వార్తాప్రభ) :** జరుగుతున్న 2024 ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళిని పాటించండి, చట్టాల్ని అతిక్రమించకుండా ఎన్నికల ప్రక్రియలో మీ ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసుకోండి అని పోలీసులు ఎంత చెప్పినా వినకుండా అత్యుత్సాహం ప్రదర్శించి 2 కేసులలో ముద్దాయిగా అరెస్ట్ అయిన వణుకూరుకు చెందిన ఆరేపల్లి శ్రీకాంత్ (31) పై పెనమలూరు పోలీస్ స్టేషన్లో రౌడీ షీట్ ఓపెన్ అయింది. వివరాల్లోకి వెళ్తే వణుకూరుకు చెందిన ఆరేపల్లి శ్రీకాంత్ ఇంజనీరింగ్ కంప్లీట్ చేసి ఖాళీగా ఉంటూ ఒక రాజకీయ పార్టీకి అనుబంధంగా పని చేస్తుంటాడు, గత నెలలో ప్రత్యర్థి పార్టీకి చెందిన అభ్యర్థిపై అభ్యంతరకర రీతిలో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి సర్క్యులేట్ చేసి పెనమలూరు నియోజకవర్గ పరిధిలో రాజకీయంగా ఉద్రిక్త వాతావరణం నెలకొనేలా చెయ్యడంతో అతనిపై పెనమలూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదుచేసి అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం తహసీల్దార్ గారి ముందు హాజరు పరిచి బైండోవర్ చెయ్యడం జరిగింది, అలా జరిగిన తర్వాత కూడా అతను మార్పు తెచ్చుకోకుండా పోలింగ్ రోజున వణుకూరు గ్రామంలో పోలింగ్ బూత్ ల వద్ద విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ పై దౌర్జన్యానికి దిగి మరికొందరు సహచరులతో కలిసి హత్యాయత్నం చేయబోయాడు, ఆ సంఘటనపై కేసు నమోదు చేసి పెనమలూరు పోలీసులు అతనిని రిమాండ్ కు పంపగా ప్రస్తుతం అవనిగడ్డ సబ్ జైలులో ఉన్నాడు, అతనిపై గతంలో ఐదు పేకాట కేసులు మరియు బైండోవర్ కేసులు నమోదు అయ్యి ఉన్నవి

**ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల కోడ్ కఠినంగా అమలు పరచడం జరుగుతుందని ఎంతటి వారైనా చట్టాన్ని ఉల్లంఘించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని, 144 సెక్షన్ అలానే 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నాయని అనుమతి లేకుండా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం, డిజె లు పెట్టడం నిషిద్ధం అని, పోలింగ్ రోజు నాడు జరిగిన పోరంకిలో జరిగిన చెదురుమదురు సంఘటనల్లో బాధ్యులు అందరిపై కేసులు నమోదు చేయడం జరిగిందని వారిలో కొంత మంది అతిగా ప్రవర్తించిన వారిని గుర్తించడం జరిగిందని వారిపై కూడా షీట్లు తెరిచేందుకు ఉన్నత అధికారుల అనుమతి కోరడం జరిగిందని సిఐ టీవివి రామారావు తెలియ పరిచారు.

## కంచర్లపాలెం పోలీసులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

● మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**విజయవాడ, మే 20 (వార్తాప్రభ) :** బాధితుల గొంతు వినిపించిన మీడియా స్వేచ్ఛపై కంచర్లపాలెం పోలీసులు దాడి చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ స్వామి భక్తి కోసం అక్రమ కేసులు పెడుతున్న కంచర్లపాలెం పోలీసుల తీరును దేశం మొత్తం చూస్తోందన్నారు. తప్పుడు కేసులు పెట్టిన కంచర్లపాలెం పోలీసులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తాడేపల్లి ఆదేశాల మేరకు సీఎస్ నేతృత్వంలోనే ఈ కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మహిళలపై జరిగిన దాడిని లైవ్‌లో చూపించారని, సీఎం, సజ్జల డైరెక్షన్‌లోనే మీడియాపై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాపై అక్రమ కేసులు బనాయిస్తున్న సీఎస్ వ్యవహార శైలిని ఈసీ కట్టడి చేయాలని కోరారు. మీడియాపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలింగ్ తదనంతర హింసపై సిట్ దర్యాప్తు కూడా పారదర్శకంగా జరగాలన్నారు. పోలింగ్ తదనంతరం జరిగిన హింసపై కాల్ డేటా బయటపెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వైసీపీ నేతలు తమ కాల్ డేటా బహిర్గతం చేయగలరా? అని సవాల్ విసిరారు. రాజేంద్రనాథ్ రెడ్డి, పీఎస్సార్ ఆంజనేయులు, రఘురామిరెడ్డి చేసిన తప్పిదాలకు కిందిస్థాయి ఉద్యోగులు బలయ్యారని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

## వాసవీ జాగృతి ఇంటర్నేషనల్ వారిచే నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చేయూత



**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** స్థానిక బంటుమిల్లి రోడ్ లో నివాసం ఉంటున్న అనుమాల శెట్టి రంగ ప్రసాద్ సతీమణి రాజేశ్వరి గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆమె దినవార కార్యక్రమాలకి వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి వేణుగోపాల్ మరియు గుడివాడ జాగృతి సభ్యుల సమక్షంలో వారి కుటుంబానికి 13,500/-రు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జాగృతి సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య గాదె మోహన్ బాబు, బచ్చు మురళీ, శేగు బబిత, బచ్చు ఉమా మహేశ్వరరావు మరియు ఆర్య వైశ్యులు పోకూరి మోహన్ రావు, పాబోలు సత్యనారాయణ కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య

● సీపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రఘు



**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పసుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కమిటీ సభ్యులు ఆర్ రఘు నివాళులర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు పని చేశారన్నారు. అలాగే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ఎన్నో కార్యక్రమాలు ఆయన జీవితంలో నిర్వహించినారు. ముఖ్యంగా ఆయన జీవిత చరిత్రను ప్రతి పార్టీ సభ్యుడు ఆదర్శంగా తీసుకొని పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సీనియర్ సిపిఎం పార్టీ నాయకులు కామ్రేడ్ నీలం మురళీకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి మరు ఈ కార్యక్రమానికి పార్టీ సభ్యులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు నారా లోకేశ్, రామ్ చరణ్ బర్త్‌డే విషెస్

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్‌కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, చంద్రబాబు తనయుడు నారా లోకేశ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'ఈ ఏడాది దేవుడు మీకు మంచి ఆరోగ్యం, ఆనందాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నా' అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు. గతంలో టీడీపీ తరపున ప్రచారం చేసిన జూనియర్ ఎన్టీఆర్, ఆ తరువాత పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. మరోవైపు తారక్‌కు స్టార్ హీరోలు రామ్ చరణ్, మహేశ్ బాబు, అల్లు అర్జున్ ఎక్స్ (ట్విటర్) వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. ఇలాంటి సంతోషకరమైన పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ట్వీట్ చేశారు.




# మిరాయ్' నుంచి మంచు మనోజ్ గ్లింప్స్ వచ్చేసింది!

● తేజా సజ్జ, కార్తీక్ ఘట్టమనేని కాంబోలో 'మిరాయ్' ● ఈ మూవీలో కీలక పాత్రలో మంచు మనోజ్ ● నేడు మనోజ్ బర్త్‌డే సందర్భంగా గ్లింప్స్ విడుదల చేసిన మేకర్స్ ● ఆకట్టుకుంటున్న మంచువారబ్బాయి వారియర్ లుక్



హనుమాన్ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరో తేజా సజ్జ నుంచి వస్తున్న చిత్రం మిరాయ్. ది సూపర్ యోధ అనేది ఉప శీర్షిక. ఈ మూవీలో మంచు మనోజ్ నెగెటివ్ రోల్‌లో నటిస్తున్నట్లు సమాచారం. సోమవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మనోజ్ పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను చిత్రం యూనిట్ విడుదల చేసింది. బ్లాక్ స్వాడ్ అనే ఓ కత్తి గురించి వివరిస్తూ యాక్షన్ సీక్వెన్స్‌తో సాగిన గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ సూపర్ ఫ్యాంటసీ మూవీకి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

# పవన్ ఫ్యాన్స్ పై మండిపడ్డ రేణు దేశాయ్

● ప్రతిసారి ఆయనతో పోల్చడమేంటని ఆగ్రహం ● ఎంతోమందిని బ్లాక్ చేశా.. అయినా ఈ కామెంట్స్ ఆగడంలేదని ఆవేదన ● తాజాగా రేణు దేశాయ్ పెట్టిన వీడియోకు పవన్ ఫ్యాన్స్ కామెంట్స్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో విడాకులు తీసుకున్న తర్వాత రేణు దేశాయ్ పిల్లలను పెంచుకుంటూ స్వతంత్రంగా జీవిస్తున్నారు. చిన్నతనం నుంచే యానిమల్ లవర్ అయిన రేణు.. చాలా జంతువులను ప్రేమగా పెంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే తన పెంపుడు జంతువులకు సంబంధించిన ఓ వీడియోను ఇన్ స్టాలో షేర్ చేశారు. దీనికి పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ పెట్టిన కామెంట్ తో రేణు దేశాయ్ తీవ్రంగా మండిపడ్డారు. మేం విడిపోయి ఏళ్లు గడిచినా ఇంకా ప్రతిదానికీ ఆయనతో పోల్చడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ తో తనకెలాంటి సమస్య లేదని, ఆయన ఫ్యాన్స్ ప్రతిసారీ తన సోషల్ మీడియా ఖాతాలపైకి వచ్చి కామెంట్స్ పెట్టడం చిరాకు తెప్పిస్తోందని ఓ పోస్ట్ పెట్టారు. ఇలాంటి కామెంట్లు పెట్టిన ఎంతోమందిని బ్లాక్ చేసినా కూడా తనకీ బెడద తప్పడంలేదని వాపోయింది. రేణు దేశాయ్ షేర్ చేసిన వీడియోకు.. 'మీది కూడా పవన్ కల్యాణ్ లాగే గోల్డెన్ హార్ట్' అంటూ ఓ నెటిజన్ కామెంట్ పెట్టాడు. దీంతో ఆ నెటిజన్ పై రేణు దేశాయ్ ఫైర్ అయ్యారు. 'నా పోస్టులను ప్రతిసారి నా ఎక్స్ హస్బెండ్ తో ఎందుకు కంపేర్ చేస్తారు? పదేళ్ల వయసు నుంచి నాకు జంతువులంటే ప్రేమ. నా ఎక్స్ హస్బెండ్ నాలాగా యానిమల్ లవర్ కాదు' అంటూ జవాబిచ్చారు. ఈ కామెంట్ స్క్రీన్ షాట్ పోస్ట్ చేస్తూ.. ఇలాంటి కామెంట్స్ బాధను, ఆవేదనను, ఆగ్రహాన్ని కలిగిస్తున్నాయని రాసుకొచ్చారు.

# బాధిత కుటుంబానికి రెండు లక్షల పిఎంజెజెబివై చెక్కును అందజేసిన ఎస్‌బిఐ బజార్ బ్రాంచ్ అధికారులు



**గుడివాడ,మే 20 (వార్తాప్రభ) :** స్థానిక ఎస్‌బిఐ బజార్ బ్రాంచ్ ఖాతాదారుడు వెన్న శ్రీనివాసరావు ఇటీవల సహజ మరణం చెందడంతో కుటుంబ సభ్యులకు రెండు లక్షల ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (PMJJBY) చెక్కును ఎస్బిఐ అధికారులు ఏలూరు రోడ్డులోని బజార్ బ్రాంచ్ శాఖ కార్యాలయం లో సోమవారం సాయంత్రం అందచేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ కొల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అతి సామాన్యులకు కూడా అందుబాటులో ఉంటుందని ఆయన తెలియజేశారు. ఏడాదికి కేవలం 436రూపాయల ప్రీమియం చెల్లిస్తే ఎటువంటి పరిస్థితుల్లో మరణించిన వారికి రెండు లక్షల బీమా నగదు అందుతుందని శ్రీనివాసరావు తెలియచేశారు. ప్రతి బ్యాంకులో ఈ పథకం అందుబాటులో ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మంచి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మధ్య తరగతి, రైతాంగ మరియు పారిశ్రామిక వర్గాల అభ్యున్నతికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న వివిధ పాలసీలను అలాగే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు క్యాష్ ఆఫీసర్ పడవల శ్రీనివాసరావు, చీఫ్ అసోసియేట్ మేక ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF II ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**I.P. No. 14/2023**

Between :-
SHAIKABDUL RAHAMAN ... PETITIONER
AND
ATTULURI VENKATA NARAYANA AND OTHERS ... RESPONDENTS

**1st RESPONDENT :-**
Attuluri Venkata Narayana, Father's Name not known to the Petitioner, Residing at Arunodayanagar, 2nd Lane, Rajarajeswaraipet, Vijayawada, N.T.R. District.

Please take Summons that the above Suit is filed against You and the same is posted on 25-06-2024 for your appearance. Therefore you are hereby directed to appear on 25-06-2024 at 10-30 A.M., either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)
**MD. HAYAD** B.Com., B.L.,
ADVOCATE
# 41-9-18, L.R.K.Towers,SF-2, 2nd Floor, Ramalayam Street, Naidupeta, Krishnalanka, Vijayawada-13.
20-5-2024.

**IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM METROPOLITAN MAGISTRATE AT VIJAYAWADA**
**O.S. No. 299/2023**

Between :-
**M/s. The Karur Vysya Bank Limited,** Governorpet Branch, Represented by its Branch Manager, Vijayawada. ... PLAINTIFF
AND
**Mr. Peddu Sankar Rao,** S/o. Sriramulu, Flat No. 65, Phase-II, Mahadevapuram Colony, Ashok Nagar, Vijayawada. ... DEFENDANT

To
**Mr. Peddu Sankar Rao,** S/o. Sriramulu, Flat No. 65, Phase-II, Mahadevapuram Colony, Ashok Nagar, Vijayawada. ... DEFENDANT

Please take notice that the Plaintiff has filed the above present Original Suit against You for Recovery of Suit Amount. The Suit is stand posted for your appearance on 25-06-2024 at 10-30 A.M. before the Hon'ble Court.

As such you are hereby required to appear either in Person or through Advocate failing which the matter will be decided as per Law.

(By the Order of the Court)
**B. VENKATA SATISH**
**G. RAVINDRA PRASAD**
Advocates
Door No. 40-7-28, 1st Floor, Behind South Indian Bank, Gokaraju Street, Moghalrajapuram, Vijayawada-520010.
Mobile No. 9393992979
20-5-2024.

**In the Court of The XII Addl. District And Sessions Judge At Vijayawada**
**M.V.O.P. No. 85/2023**

Between :-
Usala Sujatha Kumari ... Petitioner
And
B. Venkateswara Rao And 2 Others ... Respondents

To
**Respondent No. 1 :**
Budiputi Venkateswara Rao S/o. Venkayya, R/o. Nalugu Stambhala Center, Vidhyadharapuram, Vijayawada, Krishna District. Driver of Auto AP 16TJ 2770.
**Respondent No. 2:**
Budiputi Nagamani, W/o. Venkataeswara Rao, R/o. D.No. 6-90, Ibrahimpatnam, Vijayawada. Owner of Auto AP 16TJ 2770.

పై నెంబరు M.V.O.P. లో ఒకటి మరియు రెండవ రెస్పాండెంట్స్ అయిన మీకు పై M.V.O.P. సమన్లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు M.V.O.P. సంగతులు తెలియచేయవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించియున్నారు. కావున ది. 24-05-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

**వాయిదా : 24-05-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
**V. RAYAPPA,** B.A., B.L.,
ADVOCATE
RCM Church Road, Moghalrajapuram, Vijayawada-520010.
20-5-2024.

**In the Court of the Hon'ble II Addl. Senior Civil Judge At Vijayawada**
**I.P. No. 79/2023**

Between :-
Ahkalakq Mohammad ... Petitioner
And
Shaik Azmatulla And 5 Others ... Respondents

To
**2.** Shaik Akbar, S/o. Silar, R/o. Door No. 1-135, Vuyyuru Village And Mandal, Krishna District.
**3.** Mohammad Fareed Hasan Nizamuddin, S/o. Mohammad Gouse Mohiddi, R/o. Door No. 8-17-46, Ismail Street, Nizamgate Down, Winchipet, Vijayawada-1.
**4.** Shaik Abdul Subhan, S/o. Shaik Abdul Khader, R/o. Door No. 8-6-14, Lakshmaiah Street, Winchipet, Vijayawada-1.
**6.** Shaik Alli Basha, S/o. Dag Bashu, R/o. Penndyaala Village, Kanchikacherla Mandal, N.T.R. District.

పై నెంబరు గల పిటీషన్‌ను, పిటీషనర్ రెస్పాండెంట్లు నెం. 2,3,4 & 6 పై దాఖలు చేసినారు. పై నంబరు గల పిటీషన్‌లో శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిన రెస్పాండెంట్స్ అయిన మీ నలుగురు నోటీసులు తీసుకొనక కాలయాపన చేసినందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల కేసు ది. 25-06-2024న వాయిదా అయి వున్నది. కావున ఆ రోజు ఉదయం 10-30 గం,లకు పై నెంబరు గల కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపవలసినదిగా మీ పరోక్షమునందున శ్రీ కోర్టు వారు తీర్మానించగలరని యిందు మూలంగా తెలియపరచడమైనది.

**వాయిదా తేది : 25-06-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**S.A. Jilani**
Advocate
Vijayawada.
20-5-2024.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188